# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు




కూల్ న్యూస్.. తెలంగాణలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 13 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 71/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## చరిత్రలో తొలిసారి..

**గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు చట్టాలుగా...**

- పెండింగ్ బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు
- తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది
- రాజ్యాంగ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేసింది

**గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు తమిళనాడులో చట్టాలుగా మారాయి. సుప్రీంకోర్టు తీర్పువేళ ఈ పరిణామం చోటుచేసుకుంది.**

పెండింగ్ బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చిన వేళ.. తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈమేరకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవికి పంపగా ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై 2023లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బిల్లుల్ని సమ్మతించకపోవడం, పునఃపరిశీలించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని తెలిపింది. రెండోసారి ఆమోదించిన బిల్లుల విషయంలోను ఆయన తీరు మార లేదంటూ పిటిషన్‌లో

..2వ పేజీలో

## వనజీవి రామయ్య మృతికి...



# ప్రధాని మోదీ సంతాపం!

**రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ**

- చెట్లను నాటి, వాటి రక్షణ కోసం వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారు
- రామయ్య అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల ప్రేమ, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను తెలియజేస్తుంది
- వనజీవి రామయ్య అంత్యక్రియలు రేపు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడి
- జీవితాంతం మొక్కలు నాటి పెంచిన రామయ్య.. ఇంటి పేరునే వనజీవిగా మార్చుకున్నారు
- కోటి మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు..
- వనజీవి రామయ్య మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం
- చెట్లను నాటి, వాటి రక్షణ కోసం వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారు



వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

జీవితాంతం మొక్కలు నాటుతూ వన జీవిగా పేరు తెచ్చుకున్న పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. అయితే ఆయన మరణ వార్త తెలుసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. మొక్కలు నాటి వాటిని జీవితాంతం రక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అంటూ పేర్కొన్నారు మోదీ. చెట్లను నాటి, వాటి రక్షణ కోసం వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ.. రామయ్య అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల ప్రేమ, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను తెలియజేస్తుందన్నారు. కాగా వనజీవి రామయ్య అంత్యక్రియలు రేపు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. జీవితాంతం మొక్కలు నాటి పెంచిన రామయ్య.. ఇంటి పేరునే వనజీవిగా మార్చుకున్నారు. కోటి మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వనజీవి రామయ్య మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. చెట్ల ప్రేమికుడు రామయ్య మృతిపై ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. చెట్లను నాటి, వాటి రక్షణ కోసం

..2వ పేజీలో

పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య (85) మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా రామయ్య గుర్తుండిపోతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలుగులో పోస్టు చేశారు. “ లక్షలాది మొక్కలు నాటడానికి, వాటిని రక్షించడానికి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమనూ, భవిష్యత్ తరాలపట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి.. యువతలో మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి” అంటూ రాసుకొచ్చారు.

## గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం

# ఈ ఏడాదే..!!

- ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల
- ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా..
- రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది
- గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది నమోదైంది
- ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయి
- ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారు
- మంత్రి నారా లోకేశ్



**అమరావతి:** ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా.. రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది నమోదైందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని కొనియాడారు.

ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు అగ్రస్థానం

రెండో ఏడాది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం

తొలి ఏడాది ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు చివరి స్థానం

రెండో ఏడాది ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లాకు ఆఖరి స్థానం...

## మరో మూడు రోజులు

# వర్షాలే వర్షాలే..

ఆంధ్రప్రదేశ్‌లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. పగలు ఎండలు.. సాయంత్రం పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతవారణశాఖ అలర్ట్ జారీ చేసింది. ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం మరియు పరిసర ప్రాంతాల నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు ఉన్న నిన్నటి ద్రోణి, ఈ రోజు మధ్య అస్సాం నుండి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి కొనసాగుతుంది.

## జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు..

# ఇబ్బంది అనేది అపోహ


**సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదు..**

- కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదు
- జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుంది
- అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయి..ఎద్దేవా
- పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**తిరుపతి:** జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు.







ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండ రాముడు రథంపై భక్తులకు దర్శనమిచ్చారు

## వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముడి

# రథోత్సవం

**భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు**

**ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తన పాల్గొన్న తితిదే అధికారులు, పెద్ద ఎత్తున భక్తులు**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాముడు రథంపై భక్తులకు దర్శనమిచ్చారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో తితిదే అధికారులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

..2వ పేజీలో

## 8 కోట్ల జనాభాకు...

# పెను సమస్యగా మారిన చీమలు..

సూర్య



# చరిత్రలో తొలిసారి..

**(మొదటిపేజి తరువాయి)** పేర్కొంది. ఈ వ్యవహారంపై ఇటీవల సుప్రీం తీర్పు వెలువరించింది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన పది బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవికుమార్ తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సివస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని సంచలనాత్మక తీర్పు వెలువరించింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని మంగళవారం పేర్కొంది. "గవర్నర్ 10 బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి పెట్టడం న్యాయ సమ్మతం కాని ఏకపక్ష చర్య. అందుకే ఆ చర్యను తోసిపుచ్చుతున్నాం" అని జస్టిస్ జె.బి.పర్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. పెండింగులో పెట్టిన పది బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టే భావించాలని స్పష్టంచేసింది.



శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్దేశిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఇదే ప్రథమం. ఒకవేళ మంత్రిమండలి సలహా లేకుండా గవర్నర్ బిల్లు ఆమోదాన్ని నిలిపి ఉంచాలని భావించిన పక్షంలో మూడు నెలల్లోగా అలాంటి బిల్లును శాసనసభకు తిరిగి పంపాలని సూచించింది. గవర్నర్ ఈ కాల నిర్దేశాన్ని పాటించనిపక్షంలో ఆయన చర్యపై కోర్టులు న్యాయసమీక్ష జరపవచ్చని వెల్లడించింది. మంత్రి మండలి సలహా మేరకు తప్పనిసరిగా పనిచేయడం తప్ప గవర్నర్‌కు విచక్షణాధికారాలేవీ లేవని, రాజ్యాంగంలోని 200వ అధికరణం కూడా ఇదే విషయాన్ని స్పష్టంచేస్తోందని తెలిపింది. రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి ఉంచే అధికారం గవర్నర్‌కు లేదంది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

## వనజీవి రామయ్య మృతికి..
## ప్రధాని మోదీ సంతాపం!

**(మొదటిపేజి తరువాయి)** వనజీవి రామయ్య తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ.. రామయ్య అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల ప్రేమ, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను తెలియజేస్తుందన్నారు. దరిపల్లి రామయ్య గారు సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా గుర్తుండిపోతారు. లక్షలాది చెట్లను నాటడానికి, వాటిని రక్షించడానికి ఆయన తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన అవిశ్రాంత కృషి ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమనూ,భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి.

## పాస్టర్ ప్రవీణ్ బైక్‌ను ఏ వాహనమూ ఢీకొనలేదు..

**కీలక విషయాలు వెల్లడించిన ఐజీ**

**రాజమహేంద్రవరం:** పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టినట్లు ఐజీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి రాజమహేంద్రవరంలో ఆయన





వివరాలు వెల్లడించారు. "ప్రవీణ్ దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టాం. సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించాం. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదు. సోషల్ మీడియాలో మాట్లాడిన వారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదు. పోలీసుల దర్యాప్తుపై నమ్మకం ఉందని ప్రవీణ్ కుటుంబసభ్యులు చెప్పారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే. ఆయన హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం దుకాణాలకు వెళ్లారు. దారిలో ఆయనకు 3 సార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయి. ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారు. ఆయన శరీరంలో మద్యం ఆనవాళ్లు ఉన్నాయని ఎఫ్ఎస్ఎల్ నివేదిక చెప్పింది. కీసర టోల్‌ప్లాజా వద్ద ఆయన అదుపుతప్పి కింద పడిపోయారు. సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారు. రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ పరిస్థితిని ఆటో డ్రైవర్ చూశారు. ట్రాఫిక్ ఎస్సై సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారు. కండిషన్ బాగోలేదు, వెళ్లవద్దని చెప్పినా ఆయన వినలేదు. హెడ్‌లైట్ పగిలిపోవడంతో రైట్‌సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారు. ఏలూరులో ఆయన మద్యం కొనుగోలు చేశారు. మద్యం దుకాణానికి వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయి ఉంది. కొంతమూరు పైవంతెనపై కూడా ఆయన వేగంగా వెళ్లారు. ప్రమాదం జరిగిన స్థలంలో బుల్లెట్ వాహనం రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఆయన బుల్లెట్‌ను ఏ వాహనం కూడా ఢీకొనలేదు. బైక్‌కు, పక్కన వెళ్తున్న కారుకు చాలా గ్యాప్ ఉంది. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి. కంకర రాళ్లు ఉన్నాయి. బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్‌పై పడిందని ఫోరెన్సిక్ నివేదిక చెప్పింది. ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్‌గేర్‌లో ఉంది. ఇతర వాహనాలను ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారు" అని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు

## 8 కోట్ల జనాభాకు
## పెను సమస్యగా మారిన చీమలు..

**విద్యుత్, ఇంటర్నెట్ సేవలకు అంతరాయం..**

**చీమలకు ఉన్న శక్తి గురించి సుమతీ శతకంలో బద్దెన గారు ఎప్పుడో చెప్పారు. దీనికి ఓ దేశం ఇపుడు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. 8 కోట్ల జనాభా ఉన్న దేశంలో చీమలు పెద్ద సమస్యగా మారాయి. ఒక జాతికి చెందిన చీమలు భారీ కాలనీలు విద్యుత్, ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలిగిస్తున్నాయి. జర్మనీలోని కీల్ నగరంలో అనేక విద్యుత్ అంతరాయం కేసులు నమోదయ్యాయి. దానిపై నియంత్రణ సాధించడానికి శాస్త్రీయ , పరిపాలనా సంస్థలు కలిసి పనిచేస్తున్నాయి.**

ప్రపంచంలోని అత్యంత దారుణంగా దాడి చేసే చీమలు జర్మనీలో బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆ దేశంలో ఎర్రటి అగ్ని చీమల జాతి విధ్వంసం సృష్టిస్తోంది. ఈ చీమలు 'టాపినోమా మాగ్నమ్' జాతికి చెందినవి. మధ్యధరా ప్రాంతం నుంచి వచ్చిన ఈ చీమలు ఇప్పుడు ఉత్తర జర్మనీ వైపు వేగంగా కదులుతున్నాయి. ఈ సమయంలో విద్యుత్ , ఇంటర్నెట్ సేవలు కూడా అంతరాయం కలిగిస్తున్నాయి. ఈ జాతికి చెందిన చీమలు భారీ కాలనీల్లోని సాంకేతిక మౌలిక సదుపాయాలను దెబ్బతీయడమే కాదు మానవ జీవితాన్ని కూడా ప్రభావితం చేస్తున్నాయని నిపుణులు అంటున్నారు. కార్ల్స్రూహేలోని నేచురల్ హిస్టరీ మ్యూజియంలోని కీటక శాస్త్రవేత్త మాన్‌ఫ్రెడ్ వెర్హాగ్ ప్రకారం.. టాపినోమా మాగ్నమ్ సూపర్ కాలనీలలో మిలియన్ల చీమలు ఉన్నాయి. ఇవి సాంప్రదాయ చీమల జాతుల కంటే అనేక రెట్లు పెద్దవి. ఈ భారీ చీమలు జర్మనీలోని కొలోన్, హనోవర్ వంటి ఉత్తర నగరాలకు చేరుకున్నాయి. దీని కారణంగా విద్యుత్ సరఫరా, ఇంటర్నెట్ నెట్‌వర్క్ వంటి సాంకేతిక మౌలిక సదుపాయాలు ప్రమాదంలో పడ్డాయి.

**శాస్త్రవేత్తలు ఏమి చెప్పారంటే...** ఈ చీమలు ముఖ్యంగా బాడెన్-వుర్టెంబర్గ్ పరిసర ప్రాంతాలలో వేగంగా కాలనీలను ఏర్పరుచుకుంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ జాతి కారణంగా కిహోల్ అనే నగరంలో విద్యుత్ ,యు ఇంటర్నెట్ ఇప్పటికే నిలిపివేయబడ్డాయి. అంతేకాదు ఈ చీమల ఉనికి ఫ్రాన్స్ , స్విట్జర్లాండ్ వంటి ఇతర యూరోపియన్ దేశాలలో కూడా నమోదైంది. అటువంటి పరిస్థితిలో చీమలు సృష్టిస్తున్న ఈ సంక్షోభం జర్మనీకి మాత్రమే పరిమితం కాదని చెబుతున్నారు. అయితే.. స్థానిక పర్యావరణ వ్యవస్థపై ఈ చీమల విస్తృత ప్రభావం పడినట్లు ఎక్కడా నిరూపించబడలేదు. కనుక ఈ టాపినోమా మాగ్నమ్ చీమలను ఇంకా అధికారికంగా ఆక్రమణ జాతిగా ప్రకటించలేదు. అయినప్పటికీ బాడెన్-వుర్టెంబర్గ్ పర్యావరణ కార్యదర్శి ఆండ్రీ బామన్ ఈ చీమలను ఒక తెగులుగా పరిగణించాలని, సకాలంలో నియంత్రించకపోతే.. ఇవి భారీ నష్టాన్ని కలిగిస్తాయని హెచ్చరించారు.

**చీమలను ఆపడానికి ప్రయత్నాలు...** చీమలు తెస్తున్న ముప్పు దృష్ట్యా జర్మన్ శాస్త్రవేత్తలు, పరిపాలనా సంస్థలు సంయుక్తంగా ఈ చీమల వ్యాప్తిని ఆపడానికి ఒక ప్రాజెక్టుని చేపట్టాయి. కలిసి పనిచేస్తున్నాయి. సాంకేతిక మౌలిక సదుపాయాలు, పర్యావరణం, పౌరులకు జరిగే నష్టాన్ని సకాలంలో నివారించగలిగేలా ఈ దిశలో మొదటిసారిగా వ్యవస్థీకృత ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఇకపై చీమలు కేవలం ఒక తెగులు కాదని.. త్వరలో జాతీయ సవాలుగా మారనున్నాయని హెచ్చరిస్తున్నారు.

## గంట ప్రయాణం ఒక్క నిమిషంలో..
## ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన వంతెన

**బీజింగ్:** గాజు వంతెనలు, భారీ నిర్మాణాలతో ప్రపంచం దృష్టిని ఆకర్షించే చైనా మరోసారి ఇంజినీరింగ్ అద్భుతం చేసింది. ఓ భారీ లోయపై రెండు మైళ్ల పొడవుతో వంతెనను నిర్మించింది. ఈఫిల్ టవర్ కంటే ఎత్తులో ఉండే ఈ కట్టడం.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన బ్రిడ్జ్‌గా నిలవనుంది ఈ వంతెన నిర్మాణంతో గంట పట్టే ప్రయాణాన్ని నిమిషంలోనే పూర్తి చేయొచ్చని అధికారులు చెబుతున్నారు. గుయ్‌ఝౌ ప్రాంతంలోని బీపన్ నదిపై 2050 అడుగుల ఎత్తులో ఈ హువాజియాంగ్ గ్రాండ్ కెన్యాన్ బ్రిడ్జిని నిర్మించారు. 2022లో దీని నిర్మాణాన్ని ప్రారంభించగా.. కేవలం మూడేళ్లలోపే పూర్తి చేయడం విశేషం. ఈ ప్రాజెక్ట్ కోసం 280 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.2400 కోట్లు) ఖర్చు పెట్టారట. ఈఫిల్ టవర్ కంటే 200 మీటర్ల ఎత్తు, మూడు రెట్ల బరువుతో దీన్ని నిర్మించారు. ప్రస్తుతం ఈ వంతెన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఏడాది జూన్‌లోని ఈ వంతెనను ప్రారంభించనున్నారు. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో రాకపోకలకు లోయ చుట్టూ తిరిగి అవతలి వైపునకు చేరుకునేందుకు గంట సమయం పట్టేది. ఇప్పుడు ఈ బ్రిడ్జిపై నుంచి కేవలం నిమిషం వ్యవధిలో అవతలి వైపునకు వెళ్లొచ్చని చైనీస్ అధికారులు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యంతో పాటు పర్యటక ప్రాంతంగానూ ఈ వంతెన నిలవనుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. చైనాలో ఇలాంటి భారీ వంతెన నిర్మాణాలు అనేకం ఉన్నాయి. ప్రపంచంలోనే 100 అత్యంత ఎత్తయిన వంతెనల్లో దాదాపు సగం ఈ దేశంలోనే ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## త్వరలో భూమి సముద్రంలో కలిసిపోనుందా..!

**శాస్త్రవేత్తల ఆందోళనకు కారణమేంటి?**

కానీ తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ వీడియో మాత్రం ప్రతి ఒక్కరిని భయభ్రాంతులకు గురి చేస్తుంది. అతి త్వరలోనే భూమి కనుమరుగవుతుందనడానికి సాక్ష్యంగా నిలుస్తుంది ఈ వీడియో. ఈ వీడియో చూసిన జనాలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ వీడియో ప్రపంచ నాశనం గురించి పక్కా ఆధారాలతో చూపిస్తోంది. దీని ప్రకారం అతి త్వరలోనే భూమి సముద్రంలో కలిసిపోబోతోందనేది స్పష్టం అవుతోంది. ఇంతకు ఆ వీడియోలో ఏం ఉంది.. ఈ వీడియో ఎవరు రికార్డ్ చేశారంటే.. ఎలన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ భూధృవాలకు సంబంధించిన వీడియోని రికార్డ్ చేసింది. దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో.. షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. స్పేస్ ఎక్స్ ద్వారా నలుగురు వ్యక్తులు.. ది ఫ్రేమ్ 2 మిషన్ స్పేస్ క్రాఫ్ట్‌లో అంతరిక్షంలోకి వెళ్లి.. ఇప్పటి వరకు ఎవరూ చేయని సాహసాన్ని చేశారు. భూమి మీద ఉన్న ఉత్తర, దక్షిణ ధృవాలను వీడియో తీశారు. 90 డిగ్రీల కోణంలో ఈ వీడియోలను రికార్డ్ చేశారు. దీనిలో ధృవ ప్రాంతంలోని మంచు దిబ్బలు కనువిందు చేస్తున్నాయి. అంతరిక్షం నుంచి చూస్తుంటే.. మంచు కూడా నీలం రంగులో కనిపిస్తోంది.

## మూఢనమ్మకాల మత్తులో కన్న కూతురిని
## బలి ఇచ్చిన తల్లి..

**కోర్టు ఏం తీర్పు ఇచ్చిందంటే...**

**సృష్టికి ప్రతి సృష్టి జరుగుతున్న నేటి ఆధునిక కాలంలో ఇంకా పల్లెలు మూఢ నమ్మకాల మత్తులో జోగుతున్నాయి. మూఢత్వంతో సర్పదోషాన్ని తొలగించుకునేందుకు.. ఓ తల్లి కన్న కూతురిని నర బలి ఇచ్చి మాతృత్వానికే మాయం మచ్చను తీసుకువచ్చింది. కన్న కూతురునీ కడతేర్చిన ఆ తల్లికి కోర్టు ఎలాంటి శిక్ష విధించిందో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.**



సూర్యాపేట జిల్లా మోతే మండలం మేకల తండాకు చెందిన కృష్ణ, భారతి ప్రేమించుకున్నారు. అయితే వీరి పెళ్లికి పెద్దలు నిరాకరించారు. భారతికి వేరే వ్యక్తితో పెళ్లి చేయగా, భర్త నుంచి విడిపోయి 2019లో కృష్ణను వివాహం చేసుకుంది. వీరికి పాప జన్మించింది. అయితే పెళ్లికి ముందు ఆమెకు సర్పదోషం ఉందని జ్యోతిష్యుడు చెప్పడంతో అప్పటి నుంచి భారతి రకరకాల పూజలు చేస్తూ వస్తోంది. కూతురిని కూడా పట్టించుకోకుండా పూజల్లో మునిగి పోతుండటంతో విసుగు చెంది భర్త, అత్త మామలు ఆమెను మానసిక వైద్యుడికి చూపించారు. మందులు వాడకుండా భారతి.. మంత్ర శక్తులతో తన ఆరోగ్యాన్ని బాగు చేసుకుంటానని చెప్తూ పూజలు చేసేది.

**సర్ప దోష నివారణకు కూతురు బలి...** సర్ప దోష నివారణకు నర బలితో పూజలు చేయాలని భారతి భావించింది. 2021 ఏప్రిల్ 15న కృష్ణ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇదే సరైన సమయమని నిర్ణయించుకుంది. తన సర్పదోష నివారణకు ఏడు నెలల తన కుమార్తెను కిరాతకంగా నాలుక, గొంతు కోసి హత్య చేసి భారతి తన పుట్టింటికి పరారైంది. కృష్ణ ఇంటికి వచ్చేసరికి చిన్నారి రక్తపు మడుగులో పడి ఉంది. కృష్ణ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని భారతిని అరెస్టు చేసి జైలుకు పంపారు.

**భారతీకి ఉరిశిక్ష విధించిన న్యాయస్థానం...** ముక్కుపచ్చలారని కన్న కూతురును క్షుద్రపూజలకు బలి ఇచ్చిన ఘటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి పక్కా ఆధారాలు సేకరించారు. మూఢ నమ్మకం కోసం పేగు బంధాన్ని మరిచి ఏడు నెలల పసిబిడ్డను నరబలి ఇచ్చిన కిరాతక తల్లికి సూర్యాపేట జిల్లా కోర్టు ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు చెప్పింది. సర్పదోష నివారణ పేరుతో కుమార్తెను గొంతు, నాలుక కోసి హతమార్చిన ఆమెకు మరణ దండన విధించడమే సరైనదని సూర్యాపేట జిల్లా కోర్టు మొదటి అదనపు న్యాయమూర్తి ఎం.శ్యామ్ శ్రీ తీర్పు వెలువరించారు. దోషికి ఉరిశిక్షతోపాటు రూ. 5 వేల జరిమానా విధించారు. జరిమానా కట్టకుంటే అదనంగా 3నెలల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందనీ న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

## కూల్ న్యూస్.. తెలంగాణలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు

**తెలంగాణలోని పలు ప్రాంతాల్లో శని, ఆది, సోమవారాల్లో భారీ వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. కొన్నిచోట్ల వడగండ్ల వాన కురిసే చాన్స్ ఉందని వెల్లడించింది. వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఉరుములతో కూడిన వర్షం పడేప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల క్రింద నిలబడరాదన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.**

తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఏప్రిల్ 12 నుండి 14 వరకు ఉరుముల, మెరుపులు, తీవ్ర గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. హైదరాబాద్ విషయానికొస్తే, ఏప్రిల్ 16 వరకు నగరంలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని %×వీణ% తెలిపింది. వచ్చే బుధవారం వరకు ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఉంటాయని అంచనా వేసింది. కాగా శుక్రవారం హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌లో అత్యధికంగా 39.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలో అత్యధికంగా 43.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నిజామాబాద్‌లో రికార్డయింది. అంచనా వేసిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, వాతావరణ శాఖ ఏప్రిల్ 14 వరకు తెలంగాణలోని వివిధ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రెయిన్ అలెర్ట్ నేపథ్యంలో.. రాబోయే 2, 3 రోజులు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గుతాయని భావిస్తున్నారు. అంటే 3 రోజులపాటూ.. చెదురు మదురుగా తెలంగాణలో వర్షాలు పడుతూనే ఉంటాయని అధికారులు తెలిపారు. అకస్మాతుగా పిడుగులతో పడే వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మిర్చి, వరి, మొక్కజొన్న, మామిడి రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.


# మరో మూడు రోజులు వర్షాలే వర్షాలే..

మరో మూడు రోజులు వర్షాలే వర్షాలే..

**ఆంధ్రప్రదేశ్‌లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. పగలు ఎండలు.. సాయంత్రం పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతవారణశాఖ అలర్ట్ జారీ చేసింది. ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం మరియు పరిసర ప్రాంతాల నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు ఉన్న నిన్నటి ద్రోణి, ఈ రోజు మధ్య అస్సాం నుండి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి కొనసాగుతుంది.**

ఆంధ్రప్రదేశ్‌లో భిన్న వాతావరణం కొనసాగుతోంది.. పగలు ఎండలు.. సాయంత్రం పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతవారణశాఖ అలర్ట్ జారీ చేసింది. ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం మరియు పరిసర ప్రాంతాల నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు ఉన్న నిన్నటి ద్రోణి, ఈ రోజు మధ్య అస్సాం నుండి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి కొనసాగుతుంది. అలాగే.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉన్నని న్నటి ఉపరితల ఆవర్తనం బలహీనపడింది. పశ్చిమ రాజస్థాన్ నుండి తూర్పు రాజస్థాన్, వాయువ్య మధ్యప్రదేశ్ మీదుగా కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న నిన్నటి ద్రోణి బలహీనపడింది. దిగువ ట్రోపోఆవరణములో ఆంధ్రప్రదేశ్, యానాంలలో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి..

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ - యానాం:-** శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా




ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు. బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-** శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.

**రాయలసీమ :-** శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30 -40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. ఆదివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**గమనిక :-** కోస్తా ఆంధ్రప్రదేశ్ - యానాంలో గరిష్ట ఉష్ణోగ్రతలు రాగల రెండు రోజుల్లో సాధారణము కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా పెరిగే అవకాశముంది, తరువాత గణనీయమైన మార్పులేదు. రాబోయే 5 రోజుల్లో రాయలసీమలో గరిష్ట ఉష్ణోగ్రతలో గణనీయమైన మార్పులేదని.. అమరావతి వాతావరణ కేంద్రం సంచాలకులు ప్రకటనలో తెలిపారు.

# అర్బన్ కాలనీలో డ్రైనేజీ సౌకర్యం కల్పించాలి :సిపిఎం


**ఆత్మకూర్ ఏప్రిల్ 12సూర్య న్యూస్ :** పట్టణంలోని అర్బన్ కాలనీలో డ్రైనేజ్ సౌకర్యం కల్పించాలని కొత్త వీధిలైట్లు వేయాలని మంచినీటి సర పరా చేసే పైప్లైన్ల దగ్గర వాల్వుకు మరమ్మతులు చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, శాఖ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ సంబంధిత అధికారు లను కోరారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా వచ్చిన సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ అర్బన్ కాలనీ శాఖ ఆధ్వర్యంలో ప్రజలతో సంతకాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అర్బన్ కాలనీ 1985లో ఏర్పడిందని కానీ ఈ మధ్యకాలంలోనే సిమెంట్ రోడ్లు వేయడం జరిగింది. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లు ఎత్తు ఉన్నాయి ఇండ్లు కిందికి ఉండడంతో చిన్నపాటి వర్షాలకే ఇండ్లలోకి నీళ్లు రావడం రోడ్లపై నీరు ఆగి చేపల చెరువును తలపించే విధంగా ఉన్నాయని వారు అన్నారు. కావున మున్సిపల్ అధికారులు ఇంటి పన్ను వసూల్లో పై చూపే శ్రద్ధను ప్రజలు ఎదుర్కొంటున్న కనీస మౌలిక వసతుల పరిష్కారం పై కూడా చూపాలని వారు అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి అర్బన్ కాలనీలో రేణుక ఇంటి నుంచి వడ్డే రమేష్ ఇంటి వరకు, హనుమక్క ఇంటి నుంచి మీరు వల్లి ఇంటి వరకు, మంగలి పద్మావతి ఇంటి నుంచి రైస్ మిల్ అలీషా కొరకు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, కాలనీలో కొత్తగా వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, కాల్ మీ ప్రజలకు మంచిని రోజులే పైప్లైన్ల దగ్గర ఉన్న వాల్వు లీక్ అవ్వడంతో మురికి నీరు వస్తా ఉంది కాబట్టి వాల్వు వెంటనే రిపేరు చేయాలని లేని పక్షంలో ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ముందర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ధర్నా చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు జబి ఉల్లా, నాయకులు చిన్న వలి, హబీబ్,బక్కవలి మా భాష, తోపాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.




# వక్ఫ్ అమెండ్మెంట్ యాక్ట్‌ను వెంటనే రద్దు

**చేయాలి -సిపిఐ**

**ఓబులవారిపల్లి ఏప్రిల్ 12సూర్య న్యూస్ :** మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కొర్లకుంట పంచాయతీలో ఉదయం 9 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందజేసి నిరసన కార్యక్రమం తెలపడం జరిగినది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ డి హెచ్ పి ఎస్ రైల్వే కోడూరు ఏరియా కార్యదర్శి మోడీ శివయ్య మాట్లాడుతూబిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి అవుతుందని ఈ 11 సంవత్సరాల లో ప్రభుత్వ ఆస్తుల్ని కార్పొరేట్లకు దోచి పెట్టిందని తన రాజకీయ ప్రయోజనాల కోసం మతాల మధ్య చిచ్చు పెడుతూ మతసామరస్యాన్ని దెబ్బతీస్తూ మతవిద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ధి పొందుతుందన్నారు అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరణ చేశారని దేశవ్యాప్తంగా లక్షల ఎకరాల వక్ఫ్ ఆస్తులను అంబానీ అదానీ కంపెనీలకు అప్పగించడానికి చట్ట సవరణ చేశారే తప్ప ముస్లింల ప్రయోజనాల కోసం కాదని విమర్శించారు.మెజారిటీ సభ్యులు ముస్లిమే తరులను పెడుతూ భవిష్యత్తులో వక్ఫ్ ఆస్తులను సునాయాసంగా కాజేయడానికి మార్గం సుమగం చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు ఇలాంటి దుర్మార్గమైన బిల్లులను సమర్థిస్తే భవిష్యత్తులో వక్ఫ్ భూములను కూడా బడా బాబులకు దారా దత్తం చేసే ప్రమాదం కలుగుతుందని ఇది మొత్తం మానవాళికి ప్రమాదకరమని అన్నారు. బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ విరుద్ధం దేశాన్ని పాలిస్తుంది అన్నారు పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర సరుకులు రేట్లను పెంచి బిజెపి ప్రభుత్వం ప్రజలు నడ్డి గెరిస్తుందని అన్నారు.ఈ బిజెపి ప్రభుత్వానికి వెంటనే మన దేశంలో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా జరగబోయే ఎలక్షన్లలో ప్రజలే గద్దింపుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్, శివ, నారాయణ, సుబ్బమ్మ, ఈశ్వరమ్మ, నాగేంద్ర, చంద్ర వంశీ, జయన్న, యానాది,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు లక్ష్య సాధనతో ముందుకు వెళ్లాలి

**సిద్ధార్థ, శతాబ్ది కళాశాలల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రెడ్డి సుబ్రహ్మణ్యం**

**రాష్ట్రస్థాయి ర్యాంకులతో సత్తాచాటిన విద్యార్థులు**

**వై. శ్రీ వర్షిణి, ఫస్ట్ ఇయర్ 465/470**

**వై. అసూజ, సెకండ్ ఇయర్ 989/1000**



**కొత్తపేట ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** విద్యార్థులు చదువుల్లో లక్ష్యసాధనతో ముందుకు వెళ్లాలని సిద్ధార్థ,శతాబ్ది కళాశాలల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ రెడ్డి సుబ్రహ్మణ్యం సూచించారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ లో కొత్తపేట సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ మొదటి రెండవ సంవత్సరం పరీక్షల్లో సత్తా చాటి రాష్ట్ర ర్యాంకులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కట్టా నాగమోహన్ తెలిపారు.దాన్ని పురస్కరించుకుని ఆర్ఎస్ విద్యార్థులను అభినందించారు. ఫలితాలపై ప్రిన్సిపాల్ మోహన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఇంటర్ ఎంపీసీ విద్యార్థులు 1000 మార్కులకు గాను వై.అసూజ 989 ఎస్.చార్విజ 981 వి.జోస్నవి లక్మి 980 బి.యాస్మిన్ 976 పి. అపర్ణ 972 టి.దేవి చరణ్య 970 సాధించినట్లు తెలిపారు. అలాగే మొదటి సంవత్సరం విద్యార్థులు ఎంపీసీలో 470 మార్కులు కాను వై.శ్రీ.వర్షిణి 465 వై హారిక వరశ్రీ 464 కె భవ్య సావిత్రి 454 సి హెచ్ కావ్యాంజలి 453 జి శశి 453 ఎన్ ఎస్ ఎస్ వి ఎస్ దేవి 452 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు ఇంటర్ సెకండియర్ బై.పి.సి గ్రూపులో 1000 మార్కులకు గాను వి లీలామహేశ్వరి 972 వై వేణు శ్రీ 968 సాధించినట్లు తెలిపారు మొదటి సంవత్సరం బైపిసి గ్రూపు 440 మార్కులకు గాను సిహెచ్ అలేఖ్య 422 వి మీనాక్షి 421 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మోహన్ తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ఏవో రెడ్డి సత్యనారాయణ అధ్యాపకులు అభినందించారు.





# ప్రయాణికుల కోసం....వెతలు చూసిన ఎదురుచూపులు ...!

**కనీస సౌకర్యాలను కల్పించడంలో విఫలమైన అధికార యంత్రాంగం...చిమ్మ చీకట్లలో చోటుచేసుకుంటున్న చిలిపి చేష్టలు**

**భాకారపేట హై వే సర్కిల్ లో ప్రయాణికులు పడుతున్న పడరాని పాట్లు ..ఇంతటి మెగా దారుణాలకు కారకులెవరు... స్పెషల్ ఫోకస్ పై ప్రత్యేక కథనం**

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** ప్రయాణికులు తమ గమ్యాన్ని చేరుకోవడానికి, బస్టాండ్ లో బస్సులు కోసం పడిగాపులు కాస్తూ ఎదురుచూడడం సాధారణమే . వేచి ఉన్న ఆ కొద్దిపాటి సమయానికే ప్రయాణంలో ఇబ్బంది పడకుండా ఉండడానికి, ఒకవైపు చిరు తిండ్ల కోసం వ్యాపార పరంగాను, కాల కృత్యాలను తీర్చుకోవడం కోసం బాత్రూంల వైపు ,ఇలా ఎన్నో రకాలుగా తమ అవసరాలను తీర్చుకోవడం కోసం ప్రయాణికులు పరుగులు తీస్తుంటారు. ఊరు ప్రయాణం గానో ఉద్యోగ పరంగానో తమ అవసరాల కోసం మరో ప్రాంతానికి వెళ్లే ప్రయాణికులు ఆర్. టి.సి బస్సుల కోసం ఎదురు చూస్తుంటారు. కానీ అందుకు భిన్నంగా భాకరాపేట హైవేలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు మాత్రం కష్టాలే వారికోసం ఎదురుచూస్తుండడం హాస్యాస్పదంగా మారింది. ఆడవారు అర్ధరాత్రి లో తిరగడంతోనే స్వేచ్ఛ అనేది కాదు గాని, పట్టపగులు కూడా భాకరాపేట హైవే రోడ్డులో నిలబడలేని పరిస్థితి. అసలే ఎండ వేడి, సమయానికి రాలేని బస్సులు కోసం ఎదురు చూపులు, నిలవడానికి కాస్త నీడ కూడా లేని ఆ భాకరాపేట హైవే సర్కిల్ ప్రాంతం ప్రయాణికులకు పట్టపగులే చుక్కలు చూపిస్తుంది. ఇక రాత్రి కాల సమయంలో ప్రయాణికుల పరిస్థితి మరింత దారుణంగా మారింది.



కనీసం వీధిలైట్లు కూడా లేని ఆ ప్రాంతం చిమ్మ చీకట్లతో ప్రయాణికులను భయపెడుతుంది. హైవే సర్కిల్ ప్రాంతం నుండి భాకరాపేటకు చేరుకోవడానికి ఆటో వాళ్ళు అడిగిన డబ్బులే ఆ ప్రయాణికుల ప్రయాణాన్ని నిర్దేశిస్తుంది. పూర్తిస్థాయిలో మనుషులు ఉంటే గాని ఆటో ముందుకు కదలని పరిస్థితి. ఆ సమయంలో ప్రయాణికులకు ఏమి జరిగినా అడిగే దిక్కు మొక్కు లేకపోవడం ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. హైవే సర్కిల్ ప్రాంతంలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన లేని ఎంతోమంది వాహనదారులు, స్పీడ్ బ్రేకర్ల ముందు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పులి మీద పుట్రంలా ఉన్న ఎండ వేడికి సూర్యుడు కూడా తన ప్రతాపాన్ని చూపెడుతూ ప్రయాణికులను నిలవడానికి కూడా అవకాశం ఇవ్వకుండా అష్టకష్టాలు పాలు చేస్తున్నాడు. పక్క మండలాలకు వెళ్లాల్సిన కొత్త ప్రయాణికుల పాలిట, భాకరాపేట హైవే సర్కిల్ ప్రాంతం నిలువు దోపిడీలకు నిదర్శనంగా మారింది. మెగా హైవే రోడ్డు అధికారులు అరో కోర వసతులు కూడా కల్పించకుండా ఇష్టానుసారంగా దారిని మళ్లిస్తుండడం ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులు పాలుజేస్తున్నది . చిమ్మ చీకట్లలో జరిగే ఈ దారుణాలకు అడ్డుకట్ట వేసేలా సంబంధిత శాఖాధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రయాణికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.నిలవడానికి నీడ,చలివేంద్రాలుతోనైనా తమకు తాగునీటి సౌకర్యం కల్పించి,రాత్రి ప్రయాణానికి అనుకూలంగా హై వే ప్రాంతంలో తాత్కాలికంగానైనా విద్యుత్ సౌకర్యం కల్పిస్తే తమ సమస్య లకు పరిష్కారం గా ఉంటుందని ప్రయాణికులు కోరుతుండడం గమనార్హం..

**శ్రీ రామ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు అనూష కి డాక్టర్ బిఆర్ అంబేద్కర్**

# జాతీయ అవార్డు ప్రదానోత్సవం

**రాయదుర్గం ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :** చిత్తూరు నగరం లోని విజయం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ లో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇంపాక్ట్ నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నేటితరం నాటి మహనీయులు చేసిన పోరాట ఫలితమే నేటి పౌరులకు విద్య, ఉద్యోగ,ఉపాధి, మహిళలకు ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి పునాదులు వేసిన నేటి యువతకు చాటి చెప్పాల్సిన అవసరం సమాజ శ్రేయస్సు కొరకు జాతీయ స్థాయిలో ఆయా రంగాలలో ఆయా రంగాలలో సేవలం దిస్తున్న సామాజిక కార్యకర్తలకు అవార్డు ప్రధాన స్థానం చేయడం జరిగింది అందులో భాగంగా శ్రీరామ్ ఫౌండేషన్ అనూష కు డాక్టర్ బిఆర్. అంబేద్కర్ అవార్డు అందించడం జరిగింది. ఈ సంధ్బంగా తను చేస్తున్నటువంటి సేవలు ఆదర్శనీయం అభినందనలు తెలియచేస్తూ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ గౌరవ అధ్యక్షులు అవార్డ్ అందించడం జరిగింది.







# ఆకు మిరప తోటలో జీవామృతం తయారీ వినియోగం విధానం

**రైల్వే కోడూరు ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం అగ్రికల్చర్ మండల అధికారి ఏవో బి మల్లిక ఆధ్వర్యంలో చిన్న వరంపాడు పంచాయతీలో ఓ నాగేంద్ర అనే రైతు ఆకుతోటకు అరటి తోటకు అంతర్ పంట మిరప జీవామృతం చేయడం జరిగినది రెండు కేజీలు శనగపిండి రెండు కేజీలు బెల్లము ఆవు పేడ 10 కేజీలు ఆవు మూత్రం 10 లీటర్లు గుప్పెడు పుట్టుమట్టి 200 లీటర్లు వేసుకుని ఐదు రోజులు మొరగపెట్టి ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం సాయంకాలం రవి దిశలో కర్రతో కలబెట్టి ఐదు రోజులు తర్వాత పంటలకు పిచ్చి కారి చేసుకోవచ్చు డ్రిప్పు ద్వారా పాటించవచ్చు ప్రకృతి వ్యవసాయంలో ప్రతి రైతు కూడా పెట్టుబడులేని వ్యవసాయం ప్రతి రైతుకు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుంది ప్రకృతి వ్యవసాయంలో మండల ఇన్చార్జి ఎంసీఏ బుల్లయ్య పాల్గొనడం జరిగినది ఈ వస్తువులు భూమికి ఆహారం ఇస్తుంది భూమాత చెట్టుకు ఆహారం ఇస్తుంది భూములో అనేక రకాల సూక్ష్మజీవులు ఉంటాయి. ఇటు వల్ల ఉత్పత్తి చెందుతాయి భూమి బాగా గుల్లబాడుతుంది తేమశాతం ఎక్కువగా ఉంటుంది ఎండలకు తట్టుకునే శక్తి కూడా కల్పిస్తుంది కాబట్టి ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలని తెలియజేశారు.



**టిడిపి జిల్లా అధ్యక్షుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన**

# గోరంట్ల టిడిపి శ్రేణులు

**గోరంట్ల ఏప్రిల్ 12 సూర్య న్యూస్** జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కల్లుకుంట అంజనప్పకు గోరంట్ల పట్టణానికి చెందిన తెలుగు దేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ మరియు మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా లు హిందూపురం నియోజక వర్గం లోని కల్లుకుంట కు వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అలాగే భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో జన్మదినోత్సవాలతో పాటు ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించి, ఘనంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించి,ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భార్గవ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యానికి పట్టం కట్టినది శ్రీమద్రామాయణం


**తితిదే డాక్టర్ మల్లు వేంకటరెడ్డి**

**బేతంచెర్ల ఏప్రిల్ 12సూర్య న్యూస్ :** ప్రజల అభిమతం మేరకే దశరథుడు శ్రీరాముడిని రాజుగా ప్రకటించాడని, అలాగే సగర చక్రవర్తి కుమారుడైన అసమంజుడు రాజు కావడాన్ని ప్రజలు అంగీకరించని పక్షంలో ప్రజాభిప్రాయానికి విలువనిచ్చి తండ్రి అయిన సగరుడు తన కుమారుడిని రాజ్యం నుండే తరిమి వేశాడని, ప్రజాస్వామ్యం యొక్క విలువను చాటిన సద్గ్రంథం శ్రీమద్రామాయణం అని, అందుకే యుగాలు మారినా తరాలు మారినా శ్రీమద్రామాయణానికి అంతటి ఆదరణ అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బేతంచెర్ల మండలం, వీరాయిపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు శ్రీమద్రామాయణంపై వివరించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై జి.భానోజిరావు చేసిన ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకులు చంద్రశేఖర్, పురోహితులు యంబాయి పవనయ్య, పూజారి తిరుమలేశ్వర రెడ్డి, భజన మండలి సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుంకన్న, యం. శ్రీనివాసులు రెడ్డి, హనుమంతు రెడ్డి, యు.శ్రీనివాసులు రెడ్డి, రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి, యం. చిన్నస్వామి రెడ్డి, యం. రామేశ్వర రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో మాతృమూర్తులు పాల్గొన్నారు.



# బాలయ్య అడ్డాలో అక్రమ వసూలు చేస్తున్న పార్కింగ్ కాంట్రాక్టర్

**హిందూపురం ఏప్రిల్ 12సూర్య న్యూస్:** నియోజకవర్గం లో లేపాక్షి మండల కేంద్రంలో పార్కింగ్ కాంట్రాక్టర్ యాత్రికుల నుండి ఆదిక ఫీజు అక్రమంగా వసూలు చేస్తూన్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని యాత్రికులు కోరుతున్నారు. బాలయ్య అడ్డాలో యాత్రికుల నుండి ముక్కు పిండి అధిక పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ పై అధికార పార్టీ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు అని మండల ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఏప్రిల్ నెల మొదటి వారంలో లేపాక్షి పంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించారు. ఒక సంవత్సరానికి 32 లక్షల రూపాయలకు కాంట్రాక్టర్ వేలంపాట దక్కించుకున్నారు 50 రూపాయలకు మించి అధికంగా పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదని పంచాయతీ అధికారులు చెప్పినప్పటికీ తాను అంతా నా ఇష్టం అన్నట్లు ఒక కారుకి 50 రూపాయలు వసూలు చేయాల్సిన చోట 80 రూపాయలు వసూలు చేస్తూ యాత్రికుల నుండి అధిక పార్కింగ్ ఫీజ్ ముక్కు పిండి వసూలు చేస్తున్నాడు. శుక్రవారం రోజు బళ్లారి నుంచి వచ్చిన రంగప్ప అనే డ్రైవర్ దేవాలయం దగ్గర కారు వెళ్లడంతో 80 రూపాయలు వసూలు చేసినట్లు ఆ డ్రైవర్ వాపోయాడు, ఇదేందయ్యా బాలయ్య అడ్డలో ఇలాంటి అక్రమాలు చోటు చేసుకుంటున్నయ్ అని మా బళ్లారిలోని హంపి లాంటి స్థలంలో కారుకు 30 రూపాయలు వసూలు చేస్తున్నారు, నువ్వేమయ్యా 80 రూపాయలు వసూలు చేస్తున్నావ్ అంటే ఇదంతే ఇది నా అడ్డా నా ఇష్టం నీకు దిక్కున చోట చెప్పుకోపో అన్నాడు అని డ్రైవర్ రంగప్ప పేర్కొన్నారు. ఏది ఏమైనా సంబంధిత పంచాయతీ అధికారులు కలుగచేసుకొని లేపాక్షి మండల కేంద్రంలో అక్కడక్కడ పార్కింగ్ ఫీజు బోర్డు ఏర్పాటు చేయాలని లేపాక్షి మండల ప్రజలు, యాత్రికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా నందమూరి బాలయ్య కలుగచేసుకొని యాత్రికులనుండి ముక్కు పిండి అధిక పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుకుంటున్నారు.






సూర్య
ఆదివారం 13 ఏప్రిల్, 2025

## విజ్ఞాన్ బాలికల జూనియర్ కళాశాల ప్రతిభ

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 12 సూర్య న్యూస్** ఇంటర్మీడియట్ ఫలితాలలో విజ్ఞాన్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు అద్భుత ప్రతిభ చూపించి మంచి ఫలితాలు సాధించారు.



ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో (1) ఎం.ముని స్పందన 470 కీ 466, (2) పి. అయేషా ఖాన్ 464, బైపీసీ విభాగంలో (1) ఎస్ బి రాలియా బస్లి 440 కీ 426, (2) యస్ అర్షియా 422, సీఈసీ విభాగంలో యస్ ఫౌజియా 500 కీ 474 ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో యస్ సాదియా 1000 కీ 990, బైపీసీ విభాగంలో (1) అయేషా 1000 కీ 984, (2) చాను 976, సీఈసీ విభాగంలో (1)వసిమా సుల్తానా 1000 కీ 948, (2)కరిష్మా 941 మంచి మార్కులు సాధించారని కళాశాల విద్యార్థినిలకు కరస్పాండెంట్ ఆలీ అక్బర్, డైరెక్టర్ సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపల్ ఖాజా మొయినుద్దీన్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## బల్లిపాడులో వరి పంటలు కోతలు

**తాళ్లపూడి ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** మండల పరిధిలోని బల్లిపాడు గ్రామంలోని రైతులు వల్లభని చిన్న బసవన్న, వల్లభని లోహ ఉదయభాస్కర్ అనే రైతులకు



సంబంధించిన సర్వే నంబర్లు 45/2 , 5/2%జ% లలో పి ఆర్ 126 అనే రకం వరి పంట కోత ప్రయోగాలు జరిగాయి దిగుబడి 50 బస్తాలు వస్తుందని అంచనా వేయుట జరిగినది అని కొవ్వూరు ఆర్.డి.వో కార్యాలయపు ఉప గణాంక అధికారి సోమరాజు అన్నారు.ఆయన మాట్లాడుతూ పంట ఆశాజనకం గా ఉంది అని రైతులు వ్యక్తం చేస్తున్నట్లు తెలియజేశారు అని అన్నారు ఏ.ఎస్. ఓ జోడాల వెంకట్ మాట్లాడుతూ ఈ రబీ సీజన్ లో తాళ్లపూడి మండలం లో సాధారణ దిగుబడి 50 బస్తాలు గా పండిస్తున్నారు అని మొక్కజొన్న పంట 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది అని రైతులు తెలిపారు వరి పంటలు కొన్ని చోట్ల 60 బస్తాల ధాన్యపు దిగుబడి సాధిస్తున్నారు అని ఇది సంతోష దాయకం అన్నారు రైతులు నష్ట పోకుండా వ్యవసాయం చేయాలి అని దిగుబడులను తెలుసుకొని వ్యవసాయ శాఖ అందించే సూచనలు, సలహాలు పొందాలి అని కోరారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ సహాయకులు షేక్ ఆసిఫా, ఇన్స్యూరెన్స్ ఏజెంట్ గంజి శ్రీనుబాబు, టెక్నికల్ సహాయకులు రమణ,సురేంద్ర రైతులు తదితరులు పాల్గొన్నారు. .

## ఇదే అధికారం ఎల్లప్పుడూ ఉండదని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి తెలుసుకోవాలి

**- వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి**

**హొళగుంద ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఇదే అధికారం ఎల్లప్పుడూ ఉండదని ఈ విషయాన్ని తాను తెలుసుకోవాలని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు



ఎస్కే గిరి అన్నారు.ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని స్థానిక ఎల్లెల్సీ అతిథి గృహం లో వైకాపా కన్వీనర్ షఫీవుల్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కర్నూలు డిఆర్సీ సమావేశంలో తమ నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి తమ నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సాగు, తాగునీటి సమస్యల గూర్చి నీటిపారుదల శాఖ మంత్రి, మరియు సంబంధిత అధికారులను ఆయన అడుగుతూ ఉంటే, ఆయనకు సంబంధం లేని నియోజకవర్గంలోకి తలదూర్చి మరీ, మాట్లాడటం ఆదోని ఎమ్మెల్యే దుడుకుతనానికి నిదర్శనమని అన్నారు.అంతేకాకుండా ఆయన అధికార అహంకార దాహంతో ఈవిధంగా మాట్లాడితే ప్రజలు సహించరనీ, రాబోయే ఆదోని స్థానిక ఎన్నికల్లోనూ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఆయన అధికార అహంకారానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని, ఈవిషయాన్ని గమనించి ఆయన అడుగులు వేయాలని అన్నారు.అంతేగానీ తమ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని అన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా కో కన్వీనర్ లక్ష్మణ్, గోవిందు, వెంకటేష్, పంపాపతి, హనుమప్ప, రఫీక్, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ సంస్కారం కూడా గౌరవప్రథంగా ఉండాలి

**చివరిసారిగా వీడ్కోలు పలికే వారికి పూర్తి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతోనే**

**కొత్తపేట కైలాస భూమి అభివృద్ధికి అంకురార్పణ : ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** జీవిత మజిలీలో అంతిమ సంస్కారం కూడా గౌరవప్రథంగా ఉండాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



అన్నారు.కొత్తపేట బోడిపాలెం వంతెన దిగువన సుడిగుండాల పాయ వద్ద ఏర్పాటు చేసిన కైలాస భూమిని ఎంపీ హరీష్ మాధూర్, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ,బండారు సంజీవ్ లతో కలిసి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి జీవితంలో చివరి ఘట్టం పూర్తి సౌకార్యాలతో సాగనంపాలనే ఆలోచన నేడు ఈ కైలాస భూమిని అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులు,చివరిసారిగా వీడ్కోలు పలకడానికి వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా కైలాస భూమిని అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు.గతంలో ఈ ప్రదేశంలో అంత్య క్రియలు చేయడానికి వీలుగా ఉండేది కాదని,అంత్యక్రియల అనంతరం స్నానం చేయడానికి కూడా అవకాశం లేదని చెప్పారు.అటువంటి పరిస్థితి లేకుండా అన్ని సౌకర్యాలతో ఈ కైలాస భూమిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు.అంత్య క్రియలకు నూతన భవనంతో పాటు నాలుగు చట్రాలను ఏర్పాటు చేశామని,స్నానాలకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు, అలాగే అస్థికలను భద్ర పరిచేందుకు లాకర్లను కూడా సిద్ధం చేసినట్లు సత్యానందరావు వివరించారు. ఈ కైలాస భూమి అభివృద్ధి చేయడానికి సహకరించిన లైయిన్స్ క్లబ్ సభ్యులు నంబూరి రెడ్డయ్య,బాదం ఐ బ్యాంక్ నిర్వాహకులు బాదం బాలకృష్ణ దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే ఎంపీ నిధులు ఇచ్చిన హరీష్ మధూర్ కు,నిధులు కేటాయించిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే సత్యానందరావు ధన్యవాదాలు తెలియజేశారు,ఎంపీ హరీష్ చేతుల మీదుగా కైలాస రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి జయలక్ష్మి భాస్కరరావు,చిలువూరి సతీష్ రాజు,పాలూరి సత్యానందం,ముత్యాల బాబ్జీ,మిద్దే ఆదినారాయణ,ధరణాల రామకృష్ణ,కంఠంశెట్టి చంటి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్,పల్లి శాంతి, బీర ఇస్సాక్,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి కార్మికుల సమస్యల పరిష్కరించాలి

## సిఐటియు డిమాండ్

**రైల్వే కోడూరు ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** అనంతరాజుపేట పంచాయతీ, రామయ్య పాలెం, తూరుపల్లె, వాసులకు, పారం పాండు పనులు, రాఘవ రాజు పురం, పంచాయతీ,లో, కాలవపనులను, ఉపాధి కార్మికులు చేస్తున్న పనులను సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.చంద్రశేఖర్ , శనివారం ఉదయం జరుగుతున్న పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మూడు నెలల నుండి, కూలి డబ్బులు పడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి వారం వారం, కూలిమాస్టర్ అమౌంట్ ని ఇవ్వాల్సి ఉందని, కూటమి ప్రభుత్వంలో, సక్రంగా కూలి డబ్బులు ఇవ్వడం లేదన్నారు. తూర్పు పల్లె , ఉపాధి హామీ కార్మికులకు, మూడు నెలల నుండి, కూలి డబ్బులు, రాకపోవడంతో, ఐదు కిలోమీటర్ల పైగా, ఉన్న పని ప్రాంతానికి, కనీసం ఆటో చార్జీ, పెట్టుకునే పరిస్థితి లేదని, ఆందోళన వ్యక్తం చేశారు. వేసవికాలంలో ఇవ్వాల్సిన 30% ఇన్సెంటివ్ ఇవ్వడం లేదన్నారు. వేడిని తట్టుకోవడానికి, నీరసం ఉపశమనం కోసం,మజ్జిగ , ఓరాసస్, సరఫరా గత ప్రభుత్వంలోనే, నిలిపివేశారన్నారు. పని ప్రదేశంలో, మంచినీళ్లు, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.పలుగు, పార,, గోలెం, కూలీలే తెచ్చుకోవాల్సి వస్తుందని. దాని తరుగుదల, పెట్టుబడి, బాడుగలు గతంలో కూలీ మాస్టర్లో కలిపే ఇచ్చే వారిని, నేడు దాన్ని అమలు చేయలేదన్నారు. అందరి దగ్గర పరికరాలు లేవన్నారు.



బాడుగాకు,తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. పనిముట్లు, ప్రభుత్వం సమకూర్చడం లేదన్నారు. వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలన్నారు. కనీసం పని ప్రదేశాల్లో, దెబ్బలు తగిలితే,ఫస్ట్ ఎయిడ్ కిట్లు ఏర్పాటు చేయడం లేదన్నారు. వందరోజుల పని, కుటుంబంలో, కనీసం నెలరోజులు కూడా రావడం లేదన్నారు. వంద రోజులు పని,ఒక మనిషికి మాత్రం కాదని ,ఒక కుటుంబాన్ని కల్పిస్తున్నారని, కనీసం 200 రోజులకి పని దినాలు పెంచాలన్నారు . రోజు కూలి, 250 కంటే, ఎక్కడ ఎక్కువ రాలేదన్నారు.ధరలకు అనుగుణంగా. రోజు కూలి కనీసం 600 ఇవ్వాలన్నారు. కేరళ లో సిపిఎం వామపక్ష, ప్రభుత్వం, 600 ఇస్తుందని గుర్తు చేశారు.ఈ కూలి పనులకు, అధికంగా దళితులు గిరిజనులు, ఆఖరికి, అగ్రవర్ణ పేద మహిళలు పాల్గొంటున్నారని తెలిపారు. మేటికీ రెండు రూపాయలు కమిషనర్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వలసల నివారణకు, కరువు నివారణకు, 2005లో ఉపాధి హామీ చట్టాన్ని గతంలో వామపక్షాలు సిపిఎం పోరాట ఫలితంగా వచ్చిందని తెలిపారు. పాలక పార్టీలు, కాంగ్రెస్ ,బిజెపి , భూస్వామ్య పార్టీలు వ్యతిరేకించాయన్నారు. తమ భూస్వాములు పొలాల్లోకి, కూలీలు రారని, ఆందోళన చెందే వ్యతిరేకించారన్నారు. కరువు ప్రాంతాల్లో, ఈ పథకం, ఎంతో ఉపయోగపడుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి, పని కల్పించాలని, లేకుంటే వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డులు అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం, బడ్జెట్ తగ్గించి ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసి, ఎత్తివేయాలని కుట్ర జరుగుతుందని, వ్యవసాయ కార్మికులందరూ ఐక్యంగా , సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో పోరాడి నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

## దహన సంస్కారమునకు ఆర్థిక సహాయం అందించిన సందా రాఘవ

**: తారక్ చేయూత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామంజి**


**ధర్మవరం ఏప్రిల్ 12 సూర్య న్యూస్** పట్టణంలో శ్రీదేవి థియేటర్ వెనుక భాగానగల గుడిబండ వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. స్థానికులు గమనించి ఆ



కుటుంబం పేద కుటుంబం కావడంతో తారక్ చేయుత ట్రస్ట్ వారికి సమాచారాన్ని అందించారు. సమాచారం అందుకున్న తారక్ ట్రస్ట్ అధ్యక్షులు రామాంజనేయులు టిడిపి నాయకుడు, పట్టణ ప్రముఖులు, ఉదార దాత అయిన సందా రాఘవకు సమాచారాన్ని అందజేశారు. విషయం తెలిసిన వెంటనే ఆ కుటుంబానికి ఎనిమిది వేల రూపాయలు అందజేయాలని వారు సూచించడం జరిగింది. దీంతో తారక్ చేయుత ట్రస్ట్ వారు ఆ కుటుంబం వద్దకు వెళ్లి 8 వేల రూపాయల సహాయాన్ని దహన సంస్కారాలకు గాను అందజేశారు. మృతునికి భార్య లక్ష్మీదేవితో పాటు, ఒక కుమార్తె కూడా కలదు. మృతుడు పాలిష్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడని, అనుకోకుండా అనారోగ్యంతో మృతి చెందడం ఆ కుటుంబాన్ని కలచివేసింది. తదుపరి కుటుంబ సభ్యులు సందా రాఘవకు, తారక్ చేయుత ట్రస్ట్ కు కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తారక్ చేయుత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామానుజులు, తుకారాం ,ముత్యాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ తో పాటు రూ 2500 నగదును జనసేన పార్టీ వీర మహిళకు అందజేత

**మంత్రాలయం ఏప్రిల్ 12 సూర్య న్యూస్** రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మంత్రాలయం జనసేన



పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న,జనసేన పార్టీ కోసిగి మండల అధ్యక్షుడు అయిన చింతల గేని ఈ రెడ్డి ఇంటికి వెళ్లి నప్పుడు మాటల సందర్భంలో చింతల గేని ఈ రెడ్డి భార్య మాణిక్యమ్మ తమ యొక్క ఆర్థిక పరిస్థితులు బాగాలేదని లక్ష్మణ కు చెప్పారు . మంత్రాలయం నియోజవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న వెంటనే స్పందించి జనసేన పార్టీ వీర మహిళ అయిన మాణిక్యమ్మకు కుట్టుమిషన్తోపాటు రూ 2500 నగదును అందజేశారు. అందుకుగాను మాణిక్యమ్మ జనసేన పార్టీ ఇంచార్జ్ లక్ష్మణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గం లో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని జనసేన పార్టీ కొరకు కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కె .పవన్ కళ్యాణ్ తప్పకుండా గుర్తిస్తారని జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు త్వరలో మంచి రోజులు వస్తాయని బి లక్ష్మన్న హామీ ఇచ్చారు. జనసేన పార్టీకి పోస్టులు గాని, రేషన్ డీలర్ షిప్ లు కానీ, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు కానీ,మేటీలు కానీ త్వరలో రాబోవు స్థానిక ఎన్నికల పోటీలలో కూడా టిడిపి తో ఉన్న ఒప్పందం ప్రకారం జనసేన పార్టీకి ఎంత పర్సెంటేజ్ ఉందో అంత పర్సంటేజ్ తప్పకుండా ఇవ్వాలని స్నేహధర్మం పాటించాలని జనసేన పార్టీ ఇంచార్జి లక్ష్మణ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నరసింహులు, నాగేషు, కరీం స్వామి, మరియు జనసేన కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## తిరుమలలో స్వర్ణరథోత్సవం పాల్గొన్న... టిటిడి బోర్డు సభ్యులు,ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** తిరుమల వసంతోత్సవాల్లో రెండవ రోజు ఉదయం 8 నుండి 10గంటల వరకు శ్రీభూ సమేత శ్రీ మలయప్ప స్వామి వారు స్వర్ణరథంపై తిరుమాడ వీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో జగ్గంపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూ శ్రీవారి స్వర్ణ రథాన్ని తిరుమల వీధుల్లో లాగుతూ రథోత్సవంలో పాల్గొనడం జరిగింది. అనంతరం వసంత మండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, డీఎస్ ప్రసాద్, గొట్టిముక్కల రఘురామ కృష్ణంరాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

**ఎమ్మిగనూరు ఏప్రిల్ 12 సూర్య న్యూస్** పట్టణంలో జీనియస్ గ్లోబల్ కళాశాలలో విద్యార్థులు ప్రతిభ చూపించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో కళాశాల టాపర్గా 974 మార్కులతో షేక్ సఫియా ప్రతిభ చూపారు. బుట్ట శ్రావణి ఎంపీసీలో



మొదటి సంవత్సరం 463 మార్కులతో టౌన్ టాపర్గా నిలిచారు.అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ ఏ గంగాధర్ విద్యార్థులకు అభినందించారు.

# ప్రమాదవశాత్తు 11కేవి విద్యుత్ వైర్లు తగిలి ముగ్గురు మృతి

## సంబంధిత అధికారులతో మాట్లాడి ఒక్కో కుటుంబానికి 5 లక్షల రూ నష్టపరిహారం







**తూర్పుగోదావరి /కోరుకొండ ఏప్రిల్ 12 సూర్య న్యూస్:**

కోరుకొండ మండలం, కాపవరం గ్రామ సమీపంలో ఉన్న సూర్య మహాలక్ష్మి రైస్ మిల్లు (గణపతి రైస్ మిల్లు) లో ఈ ఉదయం ధాన్యం లోడ్ చేసే కన్వర్టర్ బెల్ట్ తీసుకెళ్తుండుగా ప్రమాదవశాత్తు 11కేవి విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే జాజుల వెంకన్న , ఆకుల నాని, బర్ల్ సత్యనారాయణ ముగ్గురు మృతి చెందిన విషయం జనసేన పార్టీ నాయకులు త్వరగా తెలీగానే తీవ్ర దిగ్భ్రాంతికి లోనై ఘటన స్థలానికి చేరుకుని, ప్రమాదం జరిగిన విధానాన్ని క్షుణ్ణంగా తెలుసుకుని మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చరు. వారి కుటుంబానికి అండగా నిలుస్తామని ఈ కష్టకాలంలో మనోధైర్యంతో ఉండాలని, ప్రభుత్వం తరపున, వ్యక్తిగతంగా ఆ కుటుంబాలకు అన్ని విధాల భవిష్యత్తులో అండగా ఉంటామని తెలియజేస్తూ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం తరపునుంచి మృతుడు కుటుంబానికి ఒక్కొక్కరికి 5లక్షలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, అలాగే రైస్ మిల్ యాజమాన్యం ద్వారా బాధితు కుటుంబాలకు ఒక్కొక్కరికి 15 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని పెద్దల సమక్షంలో నిర్ణయించడం జరిగింది, దానికి యాజమాన్యం అంగీకరించిందనిశాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలియజేశారు. అనంతరం ప్రమాదం జరిగిన తీరును సమగ్ర విచారణ చేపట్టి పూర్తి సమాచారాన్ని తెలియచేయాలని సంబంధిత అధికారులు ఆదేశిస్తూ జరగాల్సిన కార్యక్రమాలు వెంటనే చేపట్టి ఆ కుటుంబాలకు అండగా ఉండి సంబంధిత అధికారులను ఆదేశించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన అఖిల్ జూనియర్ కళాశాల

# విద్యార్థిని బొల్లు మణి శ్రీ

**464 మార్కులతో మండలం ఫస్ట్ సాధించడంతో అభినందించిన అధినేత ఇనకోటి గంగాధర్**

**ప్రత్తిపాడు ఏప్రిల్ 12 సూర్య న్యూస్:–** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రత్తిపాడు అఖిల్ జూనియర్ కళాశాల విద్యార్థిని బొల్లు మణి శ్రీ మండల స్థాయిలో సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల అధినేత ఇనకోటి గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు149 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 135 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, సెకండియర్ పరీక్షలకు 160 మంది హాజరు కాగా 142 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపీసీ) ఫలితాల్లో బొల్లు మణి శ్రీ 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అఖిల్ జూనియర్ కళాశాల అధినేత ఐనకోటి గంగాధర్ తో పాటు అధికారులు,అధ్యాపకులు,నాయకులు అభినందించారు.

### వక్స్ బోర్డ్ సవరణ 2025ను

# అమలను నిలిపివేయాలి

**సిపిఐ మండల కార్యదర్శి తోర్లపాటి బాబు డిమాండ్**


**చింతలపూడి ఏప్రిల్ 12 సూర్య న్యూస్** సిపిఐ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా వక్స్ బోర్డ్ 2025 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తో ర్లపాటి బాబు మాట్లాడుతూ




2014లో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఆనాటి నుంచి ఈనాటి వరకు ముస్లిం మైనార్టీ హక్కుల ను కాలరస్తు వీరిపై దాడులు చేస్తూ లౌకికవాదాన్ని అణచివేస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని దానిలో భాగమే వక్స్ బోర్డ్ సవరణ చట్టం 2025 అని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముస్లిం హక్కులను కాలరాస్తున్న ప్రధాని నరేంద్ర మోడీతో మాట్లాడి వక్స్ బోర్డ్ 2025 అమలను నిలిపివేయడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య సహాయ కార్యదర్శి దంతా కృష్ణ కమిటీ సభ్యులు ఎస్కే కాలేషా మోర్త లక్ష్మణరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టి వి ఎస్ రంగారావుకు డాక్టరేట్ ప్రధానం

**జగ్గంపేట ఏప్రిల్ 12సూర్య న్యూస్:** జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు గా పని చేస్తున్న టి వి ఎస్ రంగారావు కు గౌరవ డాక్టరేట్ లభించింది



మహాత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి పురస్కరించుకుని సౌత్ ఆఫ్రికా కు చెందిన ఎపిఫైజో ప్రొఫిటిక్ బైబిల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు పులి ప్రసాద్ ఆధ్వర్యం లో శుక్రవారం విశాఖపట్నంలో టి వి ఎస్ రంగారావుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు రంగారావు జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ విద్యార్థిని విద్యార్థుల కొరకు తన సొంత నిధులతో పాఠశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు పలు సామాజిక సేవ తత్పరత కలిగి ఉండడంతో ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధాన చేయడం జరిగిందని వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు పులి ప్రసాద్ ఈ సందర్భంగా తెలియజేశారు గౌరవ డాక్టరేట్ అందుకున్న టి వి ఎస్ రంగారావును తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నామాల కృష్ణమోహన్, హుస్నర్ బేగం, విఎస్ఎన్ మూర్తి, బి బాబురావు, బి శ్రీనివాస్, ఎస్ సూర్యప్రసాద్, ప్రతిభ, శ్రీరామ్ మూర్తి, డి పద్మావతి, సరోజినీ, నాగేంద్ర, కె తాతాజీ, బషీర బేగం షేక్, కనకదుర్గ, గంగా భావణి, బి వాణి, భాషిర్ షేక్, కె ఎ వి ఎస్ సుబ్రహ్మణ్యం, ప్రదీప్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు అభినందనలు తెలియజేశారు.

### ఇంటర్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

**హొళగుంద ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** రాష్ట్రమంతటా శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో హొలగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాల





విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరును తీసుకో వచ్చినట్లు ప్రిన్సిపల్ ప్రవీణ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నందు మొత్తం 92 మంది విద్యార్థులకు గాను 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ నందు మాత్రమే 64.13% ఉత్తీర్ణత సాధించినట్లుగా, అదేవిధంగా రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల నందు మొత్తం 147 మంది విద్యార్థులకు గాను నూట మూడు మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మొత్తం మీద 70.07% ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె వెల్లడించారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ నందు సి. ముస్కాన్ బైపిసి విభాగం నందు 96% సాధించి కళాశాల టాపర్గా నిలిచిందని, రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ నందు జె. మేఘన సీఈసి విభాగం నందు 961 మార్కులు సాధించి కళాశాలకే టాపర్గా నిలిచారని అన్నారు. కళాశాల టాపర్ గా నిలిచిన విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు, కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపల్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఆధ్యాపకేతర బృందము తదితరులు పాల్గొన్నారు.

# పలు స్వచ్ఛంద సంస్థల ప్రోత్సాహ పురస్కారాలు

**చేంజ్ ఫర్ సొసైటీ కు 28వ జాతీయ పురస్కారం**

**రాయదుర్గం ఏప్రిల్ 12 సూర్య న్యూస్** సమాజసేవలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని అనేక సేవలు సమాజానికి అందిస్తూ, కొత్త సేవకులు, కొత్త సంస్థలను ఏర్పాటు చేస్తూ, సేవలను విస్తృత పరుస్తూ, మూడు రాష్ట్రలలో రక్తసేవలు, రాయదుర్గం పరిధిలో యాచాకులకు, నిరాశ్రయులకు, అన్నం, వస్త్రాలు దుప్పట్లు అందిస్తూ, అనేక ప్రత్యేక ఆదర్శవంతమైన సేవలు అందిస్తున్న చేంజ్ ఫర్ సొసైటీ టీం సభ్యులను గుర్తించి, ఆహ్వాన పత్రిక పంపి, మూడు రాష్టలలో గొప్ప సేవలు అందిస్తున్న సేవకులలో ఒకరిగా గుర్తించి,చిత్తూరు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, సోమలరాజు ఫౌండేషన్ వారు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలం నేషనల్ బెస్ట్ సర్వీస్ అవార్డు, సేవలలో అమ్మతనం చూపుతున్న మహిళలకు మదర్ థెరిస్సా బెస్ట్ సర్వీస్ నేషనల్ అవార్డు ముఖ్య అతిథుల అమృత హస్తల మీదుగా గౌరవగా సన్మానించి కేపీ దొడ్డి మంజునాథ్, రోజా, భారతి కి










అందించారు. ఇప్పటిదాకా గత 5సంవత్సరాలుగా ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ పరిది అనేక సంస్థల నుండి 28 జాతీయ పురస్కాలు, 18 రాష్ట్రస్తాయి, 8జిల్లా స్థాయి పురస్కారాలు అందుకున్నామని తెలిపారు, ఈ సేవలు ఒకరితో సాధ్యపడలేదు అని అనేకమంది కలిసి గొప్ప ఆలోచనలతో సేవలు అందించారాని చెబుతూ,ఈ పురస్కారం అన్నదాతలు, రక్తదాతలు, సంస్థ వాలంటరీలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు , ఉద్యోగులు, విద్యా సంస్థలు, పోలీసు శాఖ, న్యాయశాఖ, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పత్రికా విలేకరులు, వీరందరి సహకారం మరువ లేనిదని. సమాజ సేవను ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు చెబుతూ. ఈ పురస్కా రం ప్రతి ఒక్కరికి అంకితం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ రాజేంద్రప్రసాద్, చిత్తూరు టీచర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేటుకురు జయప్రకాశ్ నాయుడు, విజయం ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ డాక్టర్ శైలజ, రిపబ్లిక్ పార్టీ నేషనల్ సెక్రటరీ పేరం శివ నాగేశ్వరావు, సోమలరాజు ఫౌండేషన్ సభ్యులు, సమాజ సేవకులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులపై కేసులు...

# ఉపసంహారించుకోవాలి

**రాజ్యాంగం ఇచ్చిన హక్కును, సుప్రీంకోర్టు తీర్పు ను గౌరవించాలి**

**జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వైస్ ప్రెసిడెంట్ అజాద్**

**చింతలపూడి ఏప్రిల్ 12 సూర్య న్యూస్** పల్నాడు జిల్లా మాచర్ల లో జరిగిన హత్య కథనం గురించి ప్రచురించిన సాక్షి ఎడిటర్ మరియు ఆరుగురు పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహ రించుకోవా లని, ఈరోజు చింతలపూడిలో జర్నలిస్టులు గళ మెత్తారు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని




రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే. ఆజాద్ మాట్లాడుతూ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 19 (1) ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి ఉందని ,అంతేకాక అక్టోబర్ 24 సం, 11,వ తేదీన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు గౌ.జస్టిస్ హృషికేష్,గౌ. జస్టిస్ భాటీలు పత్రికా జర్నలిస్టులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని, ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు ఉందని అంతమాత్రాన జర్నలిస్టులపై కేసులు పెట్టవద్దని తీర్పులు ఇచ్చారని ఆజాద్ గుర్తు చేశారు. కాబట్టి ప్రభుత్వం పల్నాడు జిల్లాలో జర్నలిస్టులపై సాక్షి ఎడిటర్ పై,ఆరుగురు పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,కైకలూరు లో న్యూస్ రైట్ పత్రికా ఎడిటర్ పై జరిగిన దాడిని ,రాష్ట్రంలో జర్నలిస్టుల పై దాడులు అరికట్టాలని పత్రికా స్వేచ్ఛ ను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ స్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ ఎస్ కె. అమీర్ పాషా,ప్రసాద్ రెడ్డి ముతేశ్వరరావు, కృపావరం గంధం నాగేశ్వరరావు ,మూర్తి, ఖలీల్, సంజయ్, సురేష్, ర జినీ,కిషోర్,సుధాకర్,వెంకట్,శివ,బాలు పాషి ,సునీల్ ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడిలో భారీ జాబ్ మేళా

**చింతలపూడి ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అరుదైన అవకాశంగా, భారీ స్థాయిలో ఉద్యోగ మేళా



చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 16,వ తేదీ బుధవారం (16.04.2025) నాడు నిర్వహించబడుతోంది. శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏలూరు మరియు చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ జాబ్ మేళాలో 15,కి పైగా ప్రముఖ జాతీయ మరియు బహుళజాతీయ సంస్థలు పాల్గొనబోతున్నాయి. ముఖ్య సంస్థల్లో: మోహన్ స్పింటెక్స్, వీల్స్ ఇండియా, డైకిన్, నవతా రోడ్ ట్రాన్స్పోర్ట్, ఏ యూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తదితర కంపెనీలు ఉంటాయి. విద్యార్హతలు: 10,వ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు (10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ) అర్హులైన అభ్యర్థులు పాల్గొనవచ్చు. ఈ గొప్ప అవకాశాన్ని ప్రతి నిరుద్యోగ యువతీ, యువకుడూ వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

### రైతు సంఘం జాతీయ మహాసభలను

# జయప్రదం చేయండి

**మండల సిపిఐ నాయకులు**

**యాడికి ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం నందు ఈనెల 15 -16-17 వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం లో జరిగే రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని శనివారం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ , రైతు సంఘం నియోజకవర్గ




కార్యదర్శి ఓబిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జూటూరు మహమ్మద్ రఫీ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ జూటూరు మహమ్మద్ రఫీ, ఓబిరెడ్డి మాట్లాడుతూ ఈనెల 15, 16, 17 వ తేదీన రైతు సంఘం మహాసభలలో ముఖ్యంగా రైతాంగ సమస్యలపై హార్టికల్చర్, పండ్ల తోటలు రైతు పెట్టుబడి సాయంపై రైతులు పండించిన పంటలకు గిట్టుబాట ధర కల్పించాలని, రైతులు వేసిన ప్రతి పంటకు బోనస్ ను ఇస్తూ అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు, (పండ్ల తోటలకు) ఒక ఎకరానికి లక్ష రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని, డిమాండ్ చేశారు. అదేవిధంగా యాడికి కాలువ ద్వారా 18 వేల ఎకరాలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. నిరుపేద బడుగు బలహీన వర్గాల కోసం, అనేక ఉద్యమాలు చేసి నిత్యం ప్రజా పక్షాన నిలబడి న పోరాట యోధుడు కామ్రేడ్ వీకే ఆదినారాయణ రెడ్డి పేరును యాడికి కాలువకు వీకే ఆదినారాయణ రెడ్డి పేరు పెట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈనెల 15 16 17 తేదీ న నాగపట్నంలో జరిగే రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటయ్య, సూర్యనారాయణ, గరిడీ శివన్న రామయ్య, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి బండారు రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

### వైస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా

# కసాపురం వంశీయాదవ్ ఎన్నిక

**గుంతకల్లు ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీయాదవ్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నన్ను రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నియమించడం నాకు చాలా సంతోషం గా ఉందనీ, కావున అ నమ్మకాన్ని వామ్ము చేయకుండా విద్యార్థి సమస్యల పై నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తామనీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సంవత్సరం కావొస్తున్న తల్లికి వందనం మరియు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య మెగా డీఎస్సీ హామీలని గాలికి వదిలేసింది. విద్యార్థులకు ఇచ్చినా ప్రతిహామీ నెరవేర్చే దాకా విద్యార్థుల పక్షణ నిలబడి పోరాడుతాం అని తెలియజేస్తూ నా పదవికి సహకరించిన మాజీ శాసనసభ్యులు వెంకటరామి రెడ్డి కి వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి సి.బి.మంజునాథ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.



### అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్

# 17వ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

**రాయదుర్గం ఏప్రిల్ 12 సూర్య న్యూస్** మే 15 నుండి 18 వరకు తిరుపతిలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ విలేకరుల సమావేశంలో జాతీయ మహాసభల వాల్ పోస్టర్లను సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మొహమ్మద్ మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ మాజీ విద్యార్థి నాయకుడు రిటైర్డ్ మాస్టర్ జెక్రియ పలువురు అనంత ప్రముఖులచే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సంతోష్ కుమార్ అనంతపురం సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం తమ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి 11 సంవత్సరాలు కావిస్తున్న ఉద్యోగాలు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఉద్యోగాల పీకేస్తూ దేశానికి తలమానుకులైనటువంటి త్రివేదలాలను కూడా ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేశారని. యువతను మతం పేరుతో రెచ్చగొడుతూ మనుషుల మధ్య తారతమ్యాలను ఆపాదిస్తూ వారిని కులం పేరుతోనూ మతం పేరుతో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఉద్యోగుల కల్పన చేయకపోగా ఉద్యోగ




అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్బనీ, బిఎస్ఎన్ఎల్, రైల్వే, బ్యాంకింగ్, ఎయిర్ పోర్ట్, పోర్టులు ప్రవేట్ కంపెనీలకు అప్పనంగా అప్పజెప్తో ఉన్న ఉద్యోగాలు కూడ కొడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. డబల్ ఇంజన్ సర్కార్ అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఉద్యోగాలు కల్పనలో వైఫల్యం చెందిండన్నారు. 2024 ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెగా డిఎస్సీ పైన మొదటి సంతకం చేస్తానని హామీ ఇచ్చి సంతకం చేసి నోటిఫికేషన్ మరచిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో యువతల ఉద్యమ స్ఫూర్తి నెలకొల్పడానికి తిరుపతిలో మే 15 నుండి 18 వరకు అరిగే అఖిల భారత యువజన సమాఖ్య 17వ జాతీయ మహాసభలు వేదిక కానున్నాయని జాతీయ మహాసభల్లో మొదటి రోజు మే10 వేలాది మందితో ర్యాలీ బహిరంగ సభ నిర్వహించి అనంతరం మూడు రోజులు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి 1000 ప్రతినిధులతో ప్రతినిధుల మహాసభలో దేశవ్యాప్తంగా నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ రూపొందించడానికి మహా సభలు వేదిక కానున్నాయి. దావున ఈ మహాసభ కి అధిక సంఖ్యలో యువతీ యువకులు నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మొహమ్మద్, ఏమైందిరా హ్యూమన్ రైట్స్ స్టేట్ జకిర్, హుస్సేన్, రిటైర్డ్ హెచ్ఎం జాకీర్, బంగారు భాష, ఖాజా, ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి శ్రీనివాస్, ఏఐవైఎఫ్ కుమార్ రాంబాబు, నగయ్య తదితరుల పాల్గొన్నారు.

సూర్య


# తిరుమల గోశాల పై దుష్ప్రచారం తగదు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమలపై ప్రత్యేక దృష్టి పెట్టింది

: ఎమ్మెల్యే సత్యానందరావు

కొత్తపేట ఏప్రిల్ 12 సూర్య న్యూస్: తిరుమల గోశాలలో ఆవులు మృతి చెందాయని టీటీడీ మాజీ చైర్మన్ భూమా కరుణాకర్ రెడ్డి దుష్ప్రచారం చేయడం తగదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి తిరుమల పవిత్రతను కాపాడటానికి,భక్తుల సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక కృషి చేసిందన్నారు.గత వైసీపీ ప్రభుత్వం హయాంలో తిరుమల ప్రతిష్టను దెబ్బతీసి దేవస్థానాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం తిరుమల పవిత్రతను కాపాడేందుకు,సామాన్య భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నామో స్వామి వారిని దర్శించుకోవడం వచ్చిన భక్తులను అడిగితే తెలుస్తుందని చెప్పారు.తిరుమల గోశాలలో వందలాది ఆవులు మరణించాయని చేసిన దుష్ప్రచారాన్ని ఖండించారు.తిరుమల తిరుపతి దేవస్థానంలో 2668 గోవులు ఉన్నాయని వాటిలో అనారోగ్యం,వృద్ధాప్యం వల్ల మాత్రమే చనిపోయే చనిపోయాయని వాటిని పోస్టుమార్టం చేసి వివరాలు నమోదు చేస్తారని తెలిపారు.గోశాలలో గోవులను జియో ట్యాగింగ్ ద్వారా టీటీడీ నిరంతరం పర్యవేక్షిస్తుందని వివరించారు.



గిరిజన గ్రామాల్లో జోరుగా

# కోడిపందాలు..!


చాపరాలపల్లి మామిడి తోటలో అమాయక గిరిజనుల జేబులు ఖాళీ

తూర్పుగోదావరి/ దేవీపట్నం ఏప్రిల్ 12 సూర్య న్యూస్ : ఇందుకూరు పంచాయతీ చవరాలపల్లి గ్రామం పోలీస్ స్టేషన్కు కొద్ది దూరంలో మామిడి తోటలో ఉదయం నుంచి సాయంత్రం వరకు భారీగా కోడిపందాలు నిర్వహిస్తున్నారు. గోకవరం, ఇందుకూరు, ఇందు కూరుపేట ఫజుల్లాబాద్ తదితర గ్రామాల నుండి పందెగాళ్ళు మామిడి తోటలో చేరుకొని విచ్చల విడిగా కోడిపందాలు నిర్వహించారు. గోకవరం నుండి కోళ్ల బుట్టలతో పోలీస్ స్టేషన్ మీదుగా చాపరాల పల్లి చేరుకొని లక్షల రూపాయల జట్టి పందాలు కడుతున్నారని ఆ నోట ఈ నోట విషయాలు విలువ ఎత్తుతున్నాయి. ఈ కోడిపందాలు సంబంధిత అధికారులు ఏదేమైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి అమాయక గిరిజనుల జేబులు గుల్ల చేస్తున్న కోడిపందాలు అడ్డుకోవాలని పలువురు ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నారు.



# ర్యాలీ కేశవస్వామికి భక్తులు విరాళం

ఆత్రేయపురం ఏప్రిల్ 12 సూర్య న్యూస్: ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళం అందజేశారు.ప్రముఖ పుణ్యక్షేత్రం కోనసీమ జిల్లాలో వెలసిన స్వయంభు ముందు పోలిసులకు కలిగి ఉన్న స్వామివారికి హైదరాబాద్ చెందిన దూరి అప్పారావు ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ %c% గోపాల స్వామి వారి అన్నదాన పథకమునకు రూ.10,116 ఆలే అధికారులు అందజేశారు. దాతలకు ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి. అర్చక స్వాములతో శ్రీ స్వామి వారి ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు.




# ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ఏప్రిల్ 12 సూర్య న్యూస్ : ఈ నెల 14 తేదీ రాజ్యాంగ రూపకర్త డా.బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ సెలవు దినమైన సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



అక్షానికి సంకెళ్ల జర్నలిస్టులపై కేసులు

# ఉపసంహరించుకోవాలి

రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, సుప్రీంకోర్టు తీర్పు ను గౌరవించాలి

ఆలూరు ఏప్రిల్ 12 సూర్య న్యూస్: పల్నాడు జిల్లా మాచర్ల లో జరిగిన హత్య కథనం గురించి ప్రచురించిన సాక్షి ఎడిటర్ మరియు ఆరుగురు పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహ రించుకో వాలని, ఆలూరు లో జర్నలిస్టు లు గళ మెత్తారు.ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆలూరు సాక్షి విలేకరి చంద్రబాబు మాట్లాడుతూ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 19 (1) ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి ఉందని ,అంతేకాక అక్టోబర్ 24 సం, 11,వ తేదీన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు గౌ.జస్టిస్ హృషికేష్,గౌ. జస్టిస్ భాటీలు పత్రికా జర్నలిస్టులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని, ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు ఉందని అంతమాత్రాన జర్నలిస్టులపై కేసులు పెట్టవద్దని తీర్పులు ఇచ్చారని చంద్రబాబు గుర్తు చేశారు. కాబట్టి ప్రభుత్వం పల్నాడు జిల్లాలో జర్నలిస్టులపై సాక్షి ఎడిటర్ పై,ఆరుగురు పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,క్రైకలూరు లో న్యూస్ రైట్ పత్రిక ఎడిటర్ పై జరిగిన దాడిని ,రాష్ట్రంలో జర్నలిస్టుల పై దాడులు అరికట్టాలని పత్రికా స్వేచ్ఛ ను కాపాడాలని ఆలూరు పోలీసుస్టేషన్ లో ఏఎస్ఐ చంద్రశేఖర్ కు మేమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీధర్,భీమా,ఉసేని,గోపాల్, వీరేష్,సూర్య వెలుగు గోపాల్, సాయి,టీవీ 5 గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# టీటీడీ గోమరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారాలు

టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం

ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్12 సూర్యన్యూస్: ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ రెడ్డి డైరెక్షన్ తో టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ అన్నారు. ఈ విషయంపై ఆయన శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ' గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి జగన్ రెడ్డి టీటీడీ చైర్మన్ గా నియమించారు. ఇప్పుడు మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయి. ఇవి గత



ఐదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుంది.ఇప్పుడు గడిచిన మూడు నెలల్లో వృద్ధాప్యం, వ్యాధులు వంటి కారణాలతో 40 ఆవులు మృత్యువాత పడడం జరిగింది. కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో..వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారు. గోశాలను గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతిరోజూ శుభ్రపరచడం, బ్లీచింగ్ చేయడం జరుగుతుంది.గోశాలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు..జగన్ రెడ్డి డైరెక్షన్ తో మత విద్వేషాలు రెచ్చగొడుతున్న వారిపై, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రఘురామ్ అన్నారు.

ఇంటర్ ఫస్టియర్లో 423/ 440 మార్కులతో

# కాలేజీ టాపర్గా పూజిత



మంత్రాలయం ఏప్రిల్ 12 సూర్య న్యూస్ మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన ఈనాడు రిపోర్టర్ శ్రీధర్ స్వామి సుధామణిల కూతురు జె. పూజిత ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో 423/440 మార్కులతో కాలేజ్ కాలేజ్ టాపర్ గా నిలిచి ప్రతిభ చాటింది. కర్నూలులోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో 2024, 25 సంవత్సరానికి గాను ఇంటర్ ఫస్టియర్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి ఫస్ట్ ఇయర్ ఫలితాలలో కర్నూలు శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాలలో బైపిసి ఫస్ట్ ఇయర్ చదువుతున్న జె. పూజిత 440 మార్కులకు గాను 423 మార్కులతో కాలేజ్ ఫస్ట్ వచ్చి, టాపర్ గా జె పూజిత నిలిచిందని కాలేజ్ ప్రిన్సిపాల్ వాసు బాబు తెలిపారు.ఫస్ట్ ఇయర్ బైపిసి లో కాలేజ్ టాపర్ గా నిలిచిన పూజితను కళాశాల యాజమాన్యం వాసు బాబు, అధ్యాపకులు శివ కుమారి,వనజ,రామకృష్ణ కల్పన, శివాని శాస్త్రి , ఫయాజ్ ,రామ్ , స్వర్ణలత, షాహిదా, సత్య , సుకన్య, సంధ్య తదితరులు అభినందించారు.

గజ్జహళ్లి పోతులింగేశ్వర స్వామిని దర్శించుకున్న

# ఎమ్మెల్యే బి.విరుపాక్షి

హొళగుంద ఏప్రిల్ 12 సూర్య న్యూస్: మండలం లోని గజ్జహళ్లి గ్రామంలో శ్రీ పోతులింగేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా స్వామివారిని శనివారం ఆలూరు ఎమ్మెల్యే



బి.విరుపాక్షి దర్శించుకునే ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు జరిపి ఎమ్మెల్యే విరుపాక్షి తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఆ తర్వాత వాల్మీకి మహర్షి విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన స్టీలు కంచెను రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈసారి రైతులు పండించిన పంటలు అధిక దిగుబడి అందించి రైతులకు లాభ సాటి వ్యవసాయాన్ని అందించేలా భగవంతుడు కరుణ చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ షఫీవుల, కో కన్వీనర్ లక్ష్మన్న, సర్పంచ్ ఆరుభట్ల నాగమ్మ, వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు గిరి, సర్పంచ్ తనయుడు గిరిమల, వైకాపా నాయకులు ఎంపీటీసీ కెంచప్ప,భీమలింగ, జడ్పీటిసి బావ శేషప్ప,సోషల్ మీడియా ప్రతినిధులు, వైకాపా నాయకులు ఇమామ్ హుస్సేన్, పార్టీ అనుబంధ సభ్యులు కార్యకర్తలు బి.వి.ఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# పలు సేవా కార్యక్రమాలు

జగ్గయ్యపేట ఏప్రిల్12 సూర్య న్యూస్ : జయప్రద ఫౌండేషన్ రాష్ట్ర వ్యాపితంగా పలు సేవాకార్యక్రమాలను జయప్రదంగా నిర్వహిస్తున్నట్లుగా జయప్రద ఫౌండేషన్ చైర్మన్ ,టీడీపీ




పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్దన్ అన్నారు. దీనిలో భాగంగా జగ్గయ్య పేటలోని వీవీఆర్ ఫంక్షన్ హాల్లో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లుగా జనార్దన్ తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే స్ఫూర్తితో 2018 లో జయప్రద ఫౌండేషన్ స్థాపించామని,అప్పటినుండి రాష్ట్రంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.ముఖ్యంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంతోబాటు ,అవసరమైన ఆపరేషన్ చేసి ,మందులు,కళ్ళ జోళ్ళు కూడా ఉచితంగా అందజేసామని అన్నారు.ఈ నెల 13 వతేదీ ఆదివారం జగ్గయ్యపేట వీవీఆర్ గార్డెన్స్ లో జగ్గయ్యపేటలో జరుగనున్న వైద్య శిబిరాన్ని ఈ ప్రాంతం వారు ఉపయోగించుకొని ఉచితంగా వైద్య సహాయం పొందవచ్చని సూచించారు.శిబిర ప్రారంభోత్సవంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి వై సత్యకుమార్,విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్,టీడీపీ విజయవాడ పార్లమెంటరీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్,జగ్గయ్యపేట ఎమ్మెల్యే(శ్రీరాంరాజగోపాల్(తాతయ్య),జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ ఆర్ రాఘవేంద్రరావు, ముఖ్యఅతిథులుగా పాల్గొంటారని జనార్దన్ తెలిపారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కట్టా వెంకట నరసింహారావు,గింజుపల్లి రమేష్,మేక వెంకటేశ్వర్లు, చింతల సీతారామయ్య,వేశ్వ గోపాల కృష్ణమూర్తి, వడ్లమూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ ఇంటర్ ఫలితాలలో

# చౌడేపల్లి ప్రభంజనం

చౌడేపల్లి ఏప్రిల్12 సూర్య న్యూస్ : మండలంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ ఫలితాలలో తమ సత్తా చాటారు. 92 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో ద్వితీయ సంవత్సరంలో 75 మంది పరీక్షలు రాయగా అందులో 69 మంది ఉత్తీర్ణు లైనారు. అనగా 92శాతం వచ్చినదని, 924 మార్కు లతో సానియా కళాశాలలో ప్రథమస్థానం లో నిలువగా, 910 మార్కులతో నందిని ద్వితీయ స్థానంలో నిలచింది. అలాగే మొదటి సంవత్సరం ఫలితాలలో 71 మంది పరీక్షలు రాయగా అందులో 54 మంది ఉత్తీర్ణత సాధించారని, మొదటి.సంవత్సర ఫలితాలలో 76 శాతం విద్యార్థులు పాస్ అయినట్లుకళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాశ్ తెలియజేశారు.



# స్కూల్ ప్లస్ లో వందశాతం ఉత్తీర్ణత

చౌడేపల్లి ఏప్రిల్ 12 సూర్య న్యూస్: మండలం లోని జిల్లా పరిషత్ స్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాల,చౌడేపల్లి ఇంటర్మీడియట్ ఫలితాల ప్రభంజనం ఇంటర్ ఫలితాల రెండవ సంవత్సరం ఎంపీసీ సీఈసీ రెండు గ్రూపులలో వందకు వందశాతం ఫలితాలు సాధించినందుకు బస్టాండ్ కూడలిలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. సాధారణమైన విద్యార్థులతో అసాధారణమైన ఫలితాలు సాధించిన అధ్యాపక బృందమునకు మరియు విద్యార్థులకు శుభాభినందనలు అందజేసిన పాఠశాల కమిటీ చైర్మన్ సుధాకర్ వందకు వందశాతం ఫలితాలు మొదటి పర్యాయమే సాధించడం చాలా గొప్ప విషయమని కొనియాడిన చైర్మన్ ఉత్తీర్ణత 100% సాధించడానికి మా మా అధ్యాపక బృందం కృషి చాలా ప్రశంసనీయమని స్కూల్ ప్లస్ ప్రిన్సిపాల్ నాగరాజు రెడ్డి తెలియజేశారు. ఈయన మాట్లాడుతూ ఎంపీసీలో అత్యధిక మార్కులు బి.రజిని 907/1000 అమృత వర్షిని 902/1000 కే.చంద్రిక 811/1000 ప్రథమ ద్వితీయ తృతీయ మార్కులు సాధించారని తెలియజేశారు. మొదటి సంవత్సరం సీఈసీలో




70 శాతం ఎంపీసీలో 55 శాతం ఉత్తీర్ణత సాధించారు అత్యధిక మార్కులు ఎం రెడ్డమ్మ 407/500 సాధించారని తెలియజేశారు. విద్యార్థులను కార్పొరేట్ కళాశాలలకు దీటుగా మేము తీర్చిదు ఇస్తున్నామని కేవలం బాలికల కళాశాల మాత్రమేనని కావున మండలంలోని బాలికలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మా కళాశాలలో చేరాలని తెలియ జేశారు. మొదటి ప్రయత్నంలోనే ఇంతటి అత్యున్నత ఫలితాలు సాధనలో విశేష కృషి చేసిన అధ్యాపక బృందమునకు మరియు ప్రిన్సిపాల్ నాగరాజు రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములను తల్లిదండ్రులు మరియు పాఠశాల కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్,రెడ్డి, రమణప్ప, సుదర్శన్, సోమశేఖర్, రాజప్ప, విజయలక్ష్మి, త్రిలోక్ నాథ్ రెడ్డి, మురళి, ఈశ్వర్, సుధాకర్, శ్రీనివాసన్, మునిరత్నం, శివప్రసాద్, ఆనంద్, సుబ్రహ్మణ్యం తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# డాక్టర్ .ఏ. పి.జె.అబ్దుల్ కలాం నేషనల్ అవార్డ్-2025

## అందుకున్న యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు పూలకుంట దివాకర్

**రాయదుర్గం ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :** చిత్తూరు నగరంలోని విజయం ఎడ్యుకేషనల్ ఇన్స్ ట్యూట్ కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఇంఫాక్ట్ నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బాపులే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిరక్తదానం పై కృషి చేస్తున్న మరియు నిస్వార్థంగా సమాజానికి సేవలు అందిస్తున్న వారిని గుర్తించి డాక్టర్. ఏ. ప్.పి.జే. అబ్దుల్ కలాం నేషనల్ అవార్డ్ -2024 లను" అందించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా "పి.రాజేంద్రప్రసాద్ పాలసముద్రం మండలం ఎడ్యుకేషనల్ ఆఫీసర్,యన్. రాజేంద్రన్ ఎడ్యుకేషనల్ పెనుమూర్




మండలం ,డాక్టర్ యమ్. శైలజ విజయం ఎడ్యు కేషనల్ డైరెక్టర్ చైర్మన్ ,సోమల్ రాజు చేతుల "మీదుగా అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణానికి చెందిన యువ శక్తి ఫౌండేషన్ రక్తదానం చేయిస్తూ రక్తదాతలను ప్రోత్సహి స్తూ చేస్తున్న సేవలను గుర్తించి యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షు డు పూలకుంట దివాకర్ ని డాక్టర్. ఏ. పి. జే. అబ్దుల్ కలాం నేషనల్ అవార్డ్ - 2025", సర్టిఫికెట్ అంధించి శాలువ తో ఘనంగా సత్కరించడం జరిగింది.మా యువశక్తి కు సపోర్ట్ చేస్తున్న దాతలకు,రక్త దాతలకు యువశక్తి ఫౌండేషన్ సభ్యులకు సమాజ సేవ చేస్తున్న ప్రతి ఒక్క న ఎన్జీవోకు, మిత్రులకు,శ్రేయోభిలాషులకు ఈ "డాక్టర్. ఏ. పి.జే. అబ్దుల్ కలాం నేషనల్ అవార్డ్ -2025 " ను అంకితం చేస్తున్నాము.

---

## పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం రద్దు




**కర్నూలు ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :** ఈ నెల 14 వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ప్రభుత్వ సెలవు దినం సందర్భంగా జిల్లాలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం రద్దు అయిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి వ్యయ ప్రయాసలతో జిల్లా కేంద్రానికి రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## గురుకుల విద్యా ప్రతిభకు
# చక్కటి ఉదాహరణ

### లింగాల మండల విద్యార్థుల అద్భుత విజయాలు

**లింగాల ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** మండలం లో ఇప్పట్ల సమీపంలో ఉన్న డా. బీఆర్ అంబేద్కర్ గురుకులం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో





అద్భుత ప్రతిభను ప్రదర్శించారు. ఈ విషయాన్ని గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సత్యవతమ్మ తెలియజేశారు. సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపీసీ విద్యార్థిని 925 మార్కులు, ఎంపీసీ విద్యార్థిని 887 మార్కులతో ఉత్తీర్ణులై గురుకుల స్థాయిని మరింతగా పెంచారు మొత్తం 57 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా, అందరూ ఉత్తీర్ణులవడం విశేషం. ప్రథమ సంవత్సరం పరీక్షలు రాసిన 66 మందిలో 62 మంది ఉత్తీర్ణత సాధించడం మరో గర్వకారణం ఇటు లింగాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కూడా ఫలితాల్లో తమ ప్రతిభను చాటారు. ఈ కాలేజీ నుంచి ప్రథమ సంవత్సరం పరీక్షలు రాసిన 67 మందిలో 55 మంది ఉత్తీర్ణులై మంచి విజయం సాధించగా, రెండవ సంవత్సరం పరీక్షలు రాసిన 50 మంది విద్యార్థులంతా ఉత్తీర్ణులవడం విశేషం అని ప్రిన్సిపాల్ శ్రీరాములు తెలిపారు.ఈ విజయాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ విద్యా సంస్థలు కూడా ఎలాంటి ఉన్నత ప్రమాణాలను చేరగలవో నిరూపిస్తున్నాయి.

## కామ్రేడ్ సూరబాక నాగన్నకు
# విప్లవ జోహార్లు

**- జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**

**మహబూబాబాద్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** బయ్యారం మండలం రామగుండల గ్రామ పంచాయతీలో సింగారం గ్రామానికి చెందిన కామ్రేడ్ సూరబాక నాగన్న శనివారం




తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు.1969 నుండి కమ్యూనిస్టులతో ప్రయాణాన్ని ప్రారంభించిన నాగన్న కుటుంబం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ చివరిదాకా ఆ జండాతోనే కొనసాగారు.నాగన్న తమ్ముడు సూరబాక క్రిష్ణ ఎమర్జెన్సీ కాలంలో పోలీసులచే బూటకపు ఎన్ కౌంటర్ చేయబడ్డాడు.నాగన్న భార్య కూడా పార్టీకి అండదండగా నిలబడేవారు.పోలీసు నిర్బంధం, మాఫియా ముఠా దాడులు కొనసాగిన కాలంలో కూడా వాటిని ఎదుర్కొని దృడంగా నిలబడ్డారు.నాగన్న భార్య కరోనా కాలంలో మృతి చెందారు.ఆ తర్వాత కూడా నాగన్న పార్టీ మద్దతుదారుగా కొనసాగుతూ అమరుడయ్యాడు.నాగన్న మృతదేహంపై పార్టీ నాయకులు ఎర్ర జండాను కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ నాగన్న కుటుంబం ప్రజల కోసం విలువైన త్యాగాలు చేసిందని,తుదిశ్వాస వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా నాగన్న జీవించాడని అన్నారు.నాగన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువతరం ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా డివిజన్ నాయకులు మోకాళ్ళ మురళీ కృష్ణ, బానోత్ నర్సింహా,మేకపోతుల నాగేశ్వరరావు, భూక్యా రాము,వాసం బుచ్చిరాములు,గట్ల లక్ష్మయ్య,మాడె రంగయ్య,గుగులోత్ ధర్మా,జిన్నారపు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించిన
# సిరిమువ్వ నాట్యలయ చిన్నారులు

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణానికి చెందిన సిరిమువ్వ నాట్యాలయ చిన్నారులు నృత్యంలో గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డులో 31 మంది



చిన్నారులకు స్థానం సంపాదించారు.సిరిమువ్వ నాట్యాలయ గురువు కలకొండ రాము ఆధ్వర్యంలో 2023 డిసెంబర్లో హైదరాబాద్ గచ్చిబౌలిలో కూచిపూడి మహా బృందం నాట్యంలో 4218 మంది నాట్యకారుల ప్రదర్శన లో మిర్యాలగూడకు చెందిన చిన్నారులు ప్రదర్శించగా శుక్రవారం హైదరాబాద్ లోని తెలంగాణ పరిషత్ లో జరిగిన సభలో ప్రముఖ నాట్య గురువు పసుమర్తి శేషుబాబు వేదాంతం వెంకట శర్మ, సీరియల్ ఆర్టిస్ట్ జ్యోతి రెడ్డి చేతుల మీదుగా చిన్నారులకు, గురువుకు గిన్నిస్ బుక్ రికార్డు సర్టిఫికెట్లను అందజేశారు.అనంతరం నాట్య గురువు కలకొండ రామ్ మాట్లాడుతూ మిర్యాలగూడకు చెందిన చిన్నారులకు గిన్నిస్ వరల్డ్ స్థానం సంపాదించడం చాలా ఆనందకరమైనధని ఇంకా విద్యార్థులు భవిష్యత్తులో ఇంకో ఎన్నో అవార్డులను సాధించే లక్ష్యంగా విద్యార్థులను తయారు చేస్తానని వారు అన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డులు స్థానం సంపాదించిన విద్యార్థులకు మిర్యాలగూడ డివిజన్ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు అలుగుబెల్లి వెంకట్ చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.

---

## పోగొట్టుకున్న బంగారు ఉంగరం
# భక్తుడికి అప్పగింత



**మహానంది ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రానికి స్వామి అమ్మవార్ల దర్శనార్థమై వచ్చి కోనేరులో స్థానం ఆచరిస్తుండగా పడిపోయిన బంగారం ఉంగరాన్ని దేవస్థానం అధికారులు అందజేశారు. శనివారం ప్రకాశం జిల్లా గిద్దలూరు పొందిన కె. జగన్మోహన్ రెడ్డి స్నానం ఆచరిస్తుండగా బంగారు ఉంగరం పడిపోయింది. వెంటనే భక్తుడు అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లాగా, గిరిజనులతో వెతికించి, పోగొట్టుకున్న బంగారం ఉంగరాన్ని ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తుడికి అందజేశారు.దీంతో ఆ భక్తుడు ఆలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీ పోతలింగేశ్వర స్వామి
# రథోత్సవం



**హొలగుంద ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** మండల పరిధిలోని గజ్జెహళ్లి గ్రామంలో వెలసిన శ్రీ పోతులింగేశ్వర స్వామి ఆలయంలో రథోత్సవం ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం స్వామి వారి రథోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిధ్యాల మధ్య భక్తుల డప్పు చప్పుళ్లు, మహిళల కళశాలతో లయబద్ధంగా సంప్రదాయాంగా రథోత్సవ ర్యాలీని పురవీధుల్లో నిర్వహించారు.






అడుగడుగునా భక్తులు మంగళహారతులతో స్వామికి నీరాజనాలు పలికారు. భక్తులు వివిధ వేషధారణలు ధరించి సంబరాలు జరుపుకున్నారు. పిల్లలు రథోత్సవం ముందు కోలాటలు వేశారు. భక్తుల సందడితో పరిసర ప్రాంతాలతో భక్తిభావం వెల్లివిరియగా ఆధ్యాత్మికతతో అలరారాయి. శ్రీ పోతులింగేశ్వర స్వామి రథోత్సవంలో భాగంగా పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

## బ్రహ్మాంజనేయ స్వామికి పూజలు చేస్తున్న
# ఎమ్మెల్యే కాలవ వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి


**రాయదుర్గం ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** నియోజకవర్గం శాసనసభ్యులు, విప్ కాలవ శ్రీనివాసులు, రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప సింగప్ప బావి శ్రీ బ్రహ్మ వీరాంజనేయ స్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొని తరించారు. శనివారం రాయదుర్గం పట్టణ సమీపంలోని కొండల మధ్యలో కొలువుదీరిన సింగప్ప



బావి శ్రీ బ్రహ్మ వీరాంజనేయ స్వామి కి రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న ఆధ్వర్యంలో స్వామి వారి నూతన దేవాలయం, కళశ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు, స్వామివారి భక్తుల ఆహ్వానం మేరకు వారు పూజల్లో పాల్గొని శ్రీ బ్రహ్మాంజనేయ స్వామి వారికి భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నూతన దేవాలయ ప్రారంభోత్సవం, కళశ ప్రతిష్టాపన సందర్భంగా శ్రీ బ్రహ్మాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ముందుగా మహాగణపతి పూజ, స్వస్తి పుణ్య వాచన, నాంది పంచగవ్యమేళన ప్రోక్షణ ప్రశద ఆదిత్యాది నవగ్రహారాధన వాస్తు, మహా మంగళహారతి, అగ్ని ప్రతిష్ట రక్షోఘ వాస్తు హెూమం, మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వినియోగం గావించారు. అనంతరం వృషభ లగ్నంనందు ప్రాణప్రతిష్టాపన, గర్భగుడి గోపుర శిఖర కళశ ప్రతిష్ట, మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వినియోగం గావించి పూజలకు హాజరైన భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, పూజారి తిప్పయ్య, మాజి కౌన్సిలర్ తిప్పేస్వామి, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, ఆ సేవా సమితి సభ్యులు రఘు, సిద్ధలింగ, తిప్పేస్వామి, శంకర్, సురేష్, మంజు, రఘు, ప్రసాద్, పెయింట్ నాగరాజు, గాజుల భీమరాజు, హమాలి నాగరాజు, గంగాధర్, రవి, మరియు భక్తదులు తదితరులు పాల్గొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం-ప్రమాదం జరిగితే స్పందిస్తారా..?

**చౌడేపల్లి ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :** విద్యుత్ స్థంబాలు రోడ్డుకు ఇరువైపులా ఉండటం సహజమే ఐతే ఒక్కొక్కసారి ప్రమాదాలు జరిగినప్పుడు విద్యుత్ స్థంబాలు సైతం నేలకొరుగుతుంటాయి. చేతి కందే ఎత్తులో ట్రాన్స్ ఫార్మర్లు అమర్చడం ఎంతవరకు న్యాయమో అంటున్నారు. వివరాలలోకి వెళ్తే....! చౌడేపల్లి మండలం శెట్టిపేట గ్రామ పంచాయతీ గుండా పలమనేరు-చౌడేపల్లి ప్రధాన రహదారి వెళ్తుంది.ఐతే శెట్టిపేట చెరువు నిండితే చెరువు



మొరవ నీళ్ళు రోడ్డు పైన ప్రవహిస్తుంటాయి.రోడ్డు పైన అనునిత్యం వాహనాలు వస్తూ,పోతూ ఉంటాయి.రోడ్డు ప్రక్కనే విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ అమర్చారు.ఇదే రహదారిగుండా ఎందరో అధికారులు ప్రయాణిస్తుంటారు.ఈ దృశ్యం ఎవరికి కనబడలేదా? ఏదైన రోడ్డు ప్రక్కనే ప్రమాదం జరిగితే భాద్యులు ఎవరు? ఏదైనా ప్రాణాప్రాయం సంభవిస్తే జవాబుదారీ ఎవరు?అప్పట్లో కాంట్రాక్టర్ చేయాల్సిన పనులు రైతులకు అప్పగించడం వలన ఇలా రోడ్డు ప్రక్కనే ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారు.ఇటువంటి వాటిని పరిరక్షించాల్సిన అధికారులు వెంపనే స్పందించాల్సిన అవసరం ఉంది.కావున సంబందిత అధికారులు వెంటనే ట్రాన్స్ ఫార్మర్ వేరేచోటికి మార్చాలని వాహన చోదకులు అంటున్నారు.అఃతే కాకుండా ఇలా ట్రాన్స్ ఫార్మ్ ఏర్పాటు చేయడం లో కాంటాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు అక్కడక్కడ వినిపిస్తున్నాయి. కాంట్రాక్టర్లు తాము చేయాల్సిన పనులు కూడా రైతులు వద్ద చేయిస్తున్నారని, పైగా వాటికి బిల్లులు కూడా చేయిస్తున్నారని విద్యుత్ లోక్ అదాలత్ లో పిర్యాదులు అందాయని తెలిసింది. కావున ఇకనైనా అధికారులు కాంట్రాక్టర్ల వద్ద సక్రమంగా పనులు చేయించాలని ప్రజలు వాపోచున్నారు.

---

# ఏడు వారాల వెంకన్న చక్రస్నానం అత్యంత వైభవం







**ఆత్రేయపురం ఏప్రిల్ 16 సూర్య న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణ మహెూత్సవంలో భాగంగా ఆరవ రోజు శనివారం ఉభయ రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేకువజామునే సుప్రభాత సేవ, నీరాజన మంత్ర పుష్పం, పుణ్యాహవచనంలను శాస్త్రోక్తంగా జరిపి స్వామివారిని పుష్పాలతో అలంకరించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వసంత మండపంలో మహా శాంతి హెూమం, ప్రధాన హెూమాలు, పూర్ణాహుతిలను కనుల పండువగా నిర్వహించారు. పుష్పాలతో అలంకరించిన పల్లకిలో స్వామివారిని ఆశీనులు గావించి కేరళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛారణలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ గౌతమి గోదావరి ఒడ్డుకు తోడ్కొని వెళ్లారు. తాటాకులతో వేసిన పందిరి వద్ద స్వామివారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి పంచామృతాభిషేకం చేశారు. వైఖానస ఆగమశాస్త్ర ప్రకారం ఖండవిల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో చక్రస్నాన మహెూత్సవం నిర్వహించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు సిబ్బందితో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. అనంతరం, దేవస్థానం సిబ్బంది గోదావరి నది వద్ద నిర్వహించిన చక్రస్నానంలో పాల్గొన్నారు. సాయంత్రం ధ్వజావరోహణ, బలిహరణ, దీక్షా విరమణ నిర్వహిం చారు. రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం స్వామి వారికి శ్రీపుష్పోత్సవం, ద్వాదశ అర్చనలు, ప్రదక్షిణలు, నివేదనలు, ఏకాంతసేవ, మహాదా శీర్వచనం, పండిత సత్కారం జరుగుతాయి. దీంతో ఉత్సవాలు ముగుస్తాయి.

సూర్య



### టిడిపి నాయకుడు ఆవుల వాసు జన్మదిన సందర్భంగా

# అన్నదాన కార్యక్రమం

**విడవలూరు ఏప్రిల్ 12 సూర్య న్యూస్** మండలంలో రామచంద్రపురం లో రాష్ట్ర మత్స్యకార సంక్షేమ కులాల ఉపాధ్యాక్షులు ఆవుల వాసు జన్మదిన సందర్భంగా



పొన్నపూడి రామచంద్రపురం పంచాయతీ నందు రామచంద్రపురం టిడిపి నాయకులు అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ నాయకుడు ఆవుల వాసు మరెన్నో పుట్టినరోజులు పండుగలు జరుపుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

### మాజీ ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వాడిని

# వెంటనే అరెస్ట్ చేయాలి

**హిందూపురం ఏప్రిల్ 12సూర్య న్యూస్** వైయస్ ఆర్‌సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలుచేసిన వాడిని



వెంటనే అరెస్ట్ చేయాలి అన్నారు. హిందూపురం ముదిరెడ్డి పల్లికి చెందిన టిడిపి గుండా మోహన్ అసభ్యకరం గా అనుచితంగా చేసిన నీచమైన వ్యాఖ్యలను ఖండిస్తూ వైయస్సార్సీపీ నాయకులు గుడ్డం పల్లి వేణు రెడ్డి అన్న ఆధ్వర్యం లో, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వేణు రెడ్డి మాట్లాడుతూ, హిందూపురంలో గతంలో ఎన్నడూ ఇలాంటి సంస్కృతి లేదని, టిడిపికి చెందిన ఇలాంటి గూండాలు కావాలనే వైసీపీ నాయకులను టార్గెట్ చేస్తూ,రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేస్తూ దుర్మార్గమైన సంస్కృతికి తెర లేపుతున్నారని, ఇలాంటివే మంచిది కాదని, రోజులు ఎప్పుడూ ఒకే విధంగా ఉండవు అని, ఒరేయ్ మోహన్ ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పురం వైసిపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో

# ప్రథమ చికిత్సపై శిక్షణ

**రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కార్డియోపల్మోనరీ పునరుజ్జీవనం (CPR)పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తూన్నట్లు జిల్లా




కలెక్టర్/ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు పి ప్రశాంతి తెలియ చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజ మహేంద్రవరంలో ని రెడ్ క్రాస్ కార్యాలయం లో శనివారం ప్రథమ చికిత్స శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ పాగోటి రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఇకమీదట నెలకు రెండు సార్లు చొప్పున ట్రైనింగ్ నిర్వహిస్తామని, ప్రథమ చికిత్స శిక్షణ కొరకు 9676322350 నెంబర్ ను సంప్రదించాలని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి శిక్షణ పొందటం వలన ఆకస్మాత్తుగా గుండె ఆగిన వారికి సిపిఆర్ చెయ్యడం వలన విలువైన ప్రాణాలని కాపాడ గలుగుతామని తెలిపారు.

### అంగరంగ వైభవంగా...

# స్వామివారి రథోత్సవం

**బుచ్చిరెడ్డిపాలెం ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం లో నిలిచి ఉన్న కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా శనివారం వారికి వైభవంగా రథోత్సవం



దొడ్డం రెడ్డి మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు భక్తులు స్వామివారి రథమును లాగుటకు పోటీపడ్డారు. వేద పండితుల చే వేద మంత్రాల నడుమ స్వామివారి రథోత్సవం ఉదయకర్తలు నిర్వహించారు. ఇక్కడికి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకుని గుమ్మడికాయలు టెంకాయలతో స్వామి వారికి స్వాగతం పలికారు. భక్తులకు శీతల పానీయాలు అందజేశారు. ఈ బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు చోటు చేసుకోకుండా రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు సీఐ శ్రీనివాసులురెడ్డి ఎస్సై సంతోషం గట్టి బందోబస్తు నిర్వహించారు.


# నిడదవోలు మునిసిపాలిటీ పీఠం జనసేన కైవసం

### మున్సిపల్ చైర్మన్ పై వీగిన అవిశ్వాస తీర్మానం..నెగ్గిన జనసేన

### 13 మంది వైసీపీ కౌన్సిలర్లు,టీడీపీ,ఎక్స్ అఫీషియోతో కలిపి 15కు చేరిన జనసేన బలం

**తూర్పుగోదావరి /నిడదవోలు ఏప్రిల్ 12సూర్య న్యూస్:** రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ రాజకీయ చతురతతో ఎట్టకేలకు నిడదవోలు మునిసిపాలిటీ పీఠం జనసేన కైవసం చేసుకుంది. రాష్ట్రంలో జనసేన పార్టీ ఖాతాలో ఇది తొలి మున్సిపాలిటీగా నిలిచింది. గత కొన్నాళ్లుగా నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్ పీఠం విషయంలో రేగిన ఉత్కంఠకు తెర పడింది. జనసేన వ్యూహ, ప్రతివ్యూహాలతో వేసిన అడుగులు విజయం వైపు దారి తీశాయి. దీంతో జనసేన పార్టీ శ్రేణులు,కూటమి శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. నిడదవోలులో మొత్తం 28 కౌన్సిలర్లకు జనసేన పార్టీకి ఒక్క కౌన్సిలర్ కూడా లేరు. గడిచిన ఎన్నికల్లో వైసిపి 27 స్థానాల్లో విజయం సాధించగా, టిడిపి ఒక్క స్థానంలో గెలిచింది. దీంతో వన్ సైడ్ గా వైసిపి ఈ మున్సిపాలిటీని సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం పాలకులు మారారు. నియోజకవర్గంలో కూటమి ఎమ్మెల్యేగా గెలుపొందిన జనసేన నేత కందుల దుర్గేష్ మంత్రిగా పదవీ బాధ్యతలోకి వచ్చారు. అంతే, ఇక్కడ సీను ఒక్కసారిగా మారిపోయింది. ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విధానాలు, మంత్రి కందుల దుర్గేష్ రాజకీయంగా వ్యవహరించిన తీరు, కూటమి సర్కార్ ప్రజలకు చేసిన మేలు ఇవన్నీ కౌన్సిలర్లను ఆకర్షించి జనసేనలో చేరేందుకు





ఉపకరించాయి. తొలుత చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు మరో 11 మంది వైసీపీ సభ్యులు జనసేనలో చేరిపోయారు. దీంతో 13 మంది కౌన్సిలర్లు జనసేన పార్టీకి ఏర్పడ్డారు. కూటమి భాగస్వామ్యంలో ఉన్న టిడిపి కౌన్సిలర్ ని కలుపుకుంటే 14 మంది బలం ఇక్కడ జనసేనకు చేరింది. మంత్రిగా ఉన్న దుర్గేష్ కి ఎక్స్ అఫీషియో మెంబర్ ఓటు హక్కు ఉండటంతో ఆ బలం 15కి పెరిగింది. ఏప్రిల్ 3న మునిసిపల్ చైర్మన్‌పై అవిశ్వాసానికి తీర్మానం పెట్టాలంటూ వైసీసీ కౌన్సిలర్లు ఆర్డీవో, కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు, అయితే ఇంతలోనే మరి కొంతమంది జనసేనలో చేరుకోవడంతో వారికి అవిశ్వాస తీర్మానానికి తగ్గ బలం కూడా సరిపడని పరిస్థితి ఏర్పడింది. దీంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఈ క్రమంలో జనసేన పార్టీ ఇక్కడి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. జీరో స్థాయి నుండి పీఠం అధిష్టించే స్థాయికి చేరడం సాధారణ విషయం కాదు. తెరవెనుక మంత్రి కందుల దుర్గేష్ రాజకీయ చాణక్యంతో నిడదవోలు మున్సిపల్ పీఠంపై జనసేన జెండా ఎగరుతోంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ విజయం కోసం కష్టపడిన పార్టీ శ్రేణులను ప్రత్యేకంగా అభినందించారు. ఇక నుండి నిడదవోలు పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ అహర్నిశలు కృషి చేయాలని దానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## ఇప్పలపోలమ్మ తల్లి పండుగను విజయవంతంగా చేద్దాం

### పార్వతీపురం ఉత్సవ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే విజయచంద్ర హామీ





**పార్వతీపురం ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా గ్రామ దేవతలు అయిన శ్రీ శ్రీ ఇప్పలపోలమ్మ మరియు ఎర్ర కంచమ్మ తల్లి పండుగలను జూన్ 1, 2, 3 తేదీలలో జరుపుటకు ఆయా కమిటీ పెద్దలు నిశ్చయించిన విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో శనివారం ఇప్పలపోలమ్మ గ్రామ దేవత ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయచంద్రను కలుసుకొని పండుగ నిర్వహణ పై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పార్వతీపురంలో త్వరలో నిర్వహించనున్న ఇప్పలపోలమ్మ తల్లి గ్రామ దేవత పండుగను అందరూ కలసికట్టుగా, విజయవంతంగా నిర్వహించేందుకు రైతులు ,వర్తకులు , స్థానికులు అందరూ ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు. ముందెన్నడూ ఎవ్వరూ చేయని విధంగా ఈ పండుగను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలంతా సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఆ తల్లి ఆశీస్సులు అందరికీ ఉంటాయని, ఇదే స్ఫూర్తితో పండుగను జరిపించేందుకు తాను ముందు నిలబడతానని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాల యేసు విద్యార్థుల

# విజయ కేతనం

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ లో ఇంటర్మీడియట్ విద్యా బోర్డు శనివారం ఇంటర్ ఫలితాలు ప్రకటించించారు. ఇంటర్ మొదటి మరియు రెండవ



సంవత్సర ఫలితాల్లో స్థానిక బాలయేసు జూనియర్ కళాశాల, హిందూపురం విద్యార్థుల విజయ దుందుభి మోగించారు. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ యం. సౌరి రెడ్డి, చైర్మన్ యం. బలరామి రెడ్డి, కరస్పాండెంట్ యం. బాల ప్రతాప రెడ్డి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. ఇంటర్ లో సీనియర్ విద్యార్థుల ఫలితాలు ఈ విధంగా వున్నాయి. సీనియర్ ఎంపిసిలో బి. షీమా సాదియా 988/1000,యన్. ప్రహర్ష 983/1000 సాధించారు. సీనియర్ బైపిసిలో శ్రీ లాస్య 946/1000, జ్యోతి డో రిస్ 930/1000 లతో విజయం సాధించారు. సీనియర్ ఇంటర్ లో డి. డింపుల్ 937/1000 సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్ హేమ 462 /470, ఎం శ్రావణి 459/ 470 ,యశస్విని 457/ 470, జూనియర్ బైపీసీలో జి. అమూల్య 419 /440 ,సాయి చందన 414/470 , జూనియర్ ఎంఇసిలో సి. గ్రంథ హారిక 471/500 సాధించిన విద్యార్థులకు విధ్యార్థులను అభినందించారు.

### కోనేరులో పోయిన ఉంగరాన్ని వెతికించి

# అప్పగించిన దేవస్థానం సిబ్బంది

**మహానంది ఏప్రిల్ 12 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రానికి స్వామి అమ్మవార్ల దర్శనార్థమై వచ్చి కోనేరులో స్నానం ఆచరిస్తుండగా పడిపోయిన బంగారు ఉంగరాన్ని



దేవస్థానం అధికారులు అందజేశారు. శనివారం ప్రకాశం జిల్లా గిద్దలూరు చెందిన కె. జగన్మోహన్ రెడ్డి స్నానం ఆచరిస్తుండగా బంగారు ఉంగరం పడిపోయింది. వెంటనే భక్తుడు అక్కడే విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లాగా, గిరిజనులతో వెతికించి, పోగొట్టుకున్న బంగారు ఉంగరాన్ని ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తుడికి అందజేశారు. దీంతో ఆ భక్తుడు ఆలయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బస్ డిపో వద్ద ఈయూ ధర్నా

**జగ్గయ్యపేట ఏప్రిల్12 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట డిపోలో పలు సమస్యలపై ఎంప్లాయిస్ యూనియన్ డిపో కమిటీ శనివారం గేట్ ధర్నా నిర్వహించారు ముఖ్యంగా డిపో మేనేజర్



,అసిస్టెంట్ మేనేజర్ మొండి వైఖరి, యూనియన్ పక్షపాత వైఖరి అక్రమ ఓడీలు,చార్ట్ బుకింగ్ దగ్గర జరుగుతున్నటువంటి అవకతవకలు, పలు సమస్యలపై నిరసన గళం వ్యక్తం చేశారు. డిపోలో కొత్త రూట్ లు తీసుకురావాల్సింది పోయి ఉన్న సర్వీసులను తొలగించడానికి డిపో మేనేజర్ అవలంబిస్తున్నటువంటి చర్యలపై ఎంప్లాయిస్ యూనియన్ నిరసన వ్యక్తం చేసింది. డిపో లో వున్న సమస్యలు పై ఉన్నత అధికారులకు పలుమార్లు తెలియపరచినా గానీ ఎటువంటి చర్యలు తీసుకొనకపోవడం వలన ధర్నా కార్యక్రమం చేయాల్సి వచ్చిందని యూనియన్ నాయకులుతెలిపారు.. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు కళ్యాణం కృష్ణా రావు డిపో కార్యదర్శి,ఆనంద్ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# బజరంగదళ్ అంటే ఆంజనేయస్వామి సైన్యం అని అర్థం

### మనమంతా ఈ దేశానికి ధర్మానికి సైనికులం లాంటి వాళ్లము అని అర్థం

**గుంతకల్లు ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :** 1985 సంవత్సరంలో రామజానకీ రథయాత్రకు రక్షకులు, సేవకులుగా ఆరంభమైన బజరంగ్ దళ్ నేడు దేశమంతటా విస్తరించింది. దేశమంతటా యువకులకు దేశభక్తి, హిందూ భావనలు, జాతీయత మొదలగు అంశాలపై శిక్షణనిస్తూ హిందూ చైతన్యానికి దోహదపడుతూ ఉంది. సేవా, సురక్ష సంస్కార్ అనే నినాదంతో యువకులలలో చైతన్యం నింపి అనేక మంది యువకులను దేశభక్తులుగా తయారు చేస్తుంది. గోసంరక్షణ, అయోధ్యలో రామమందిర నిర్మాణం, మన సంస్కృతి సంప్రదాయాలు కాపాడటం, సేవా సహాయ కార్యక్రమములలో పాల్గొనేట్లు చేయడం, దేశానికి రక్షణగా నిలవడంలో ప్రముఖ పాత్ర వహించేలా యువతను తయారు చేసే కార్యంలో బజరంగ్ దళ్ ప్రగతి పథంలో పయనిస్తూ ఉంది. హిందూ ధర్మానికి విఘాతం ఏర్పడే పరిస్థితులలో యువకులను






చైతన్యం చేయడానికి బజరంగ్ దళ్ ముందుంటుందని డాక్టర్ పోలూరి రామ్మూర్తి ,బజరంగ్ దళ్ రాష్ట్ర కో కన్వీనర్ కసాపురం రవి మాట్లాడి చెప్పారు. అలాగే ఆ బజరంగి గురించి కూడా ఆదర్శ గుణగణాలు సత్రసాలు జగదీష్ గుప్తా ఆ హనుమంతుని ఆదర్శ గుణ గుణాలు గురించి తెలియపరుస్తూ యువతను ఉత్తేజపరిచారు. మరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పట్టణ అధ్యక్షులు మణిచంద్ కార్వా, పట్టణ కార్యదర్శి రఘురాం , బజరంగ్దళ్ సంయోజక్ సంజీవరెడ్డి, ,గోరక్ష ప్రముఖ రంగస్వామి, సహకార దర్శి కోనంకి బిందు , జిల్లా కార్యదర్శి విశ్వనాథం , పద్మ కృష్ణ మోహన్ , కవిత , పరిమళాచారి , మోహన్ నాయుడు, గద్వాల్ ప్రతాప్ , శీతాలు , సేవిక సమితి సౌజన్య , ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బ్రహ్మయ్య , ఆంజనేయులు , చింతామణి మునిస్వామి ఆనంద్ సింగ్ , భాస్కర్ , హనుమన్ భక్తులు కావలి జనార్ధన్ నాయుడు, రాయల్ రంగ ,బిజెపి కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఇంటర్ ఫలితాలలో తపస్య జూనియర్ కళాశాల

# విద్యార్థుల విజయకేతనం

**పులివెందుల ఏప్రిల్12 సూర్య న్యూస్** పులివెందుల పట్టణంలోని స్థానిక తపస్య జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో



అత్యధిక మార్కులు సాధించి విజయ కేతనం ఎగురవేశారని కరస్పాండెంట్ ఏ. చంద్ర ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు కె. ఉత్రేక్ష 460, భవ్య శ్రీ 448, యోగ మునీంద్ర రెడ్డి 415, జి. తారక నరసింహారెడ్డి 412, స్నేహలత రెడ్డి 411, ఎం. వెంకట సుదర్శన్ 410, గంగా లలిత 406, ఎం గంగా కార్తీక్ 406, కె. దివ్యశ్రీ 402, తేజ శ్రీ సాయి 402, ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు వి. జోష్ణ 983, జె. శ్వేత 950, డి. తహసీన్ 945, ఎన్. మహాలక్ష్మి 929, సాయి విగ్నేష్ రెడ్డి 918, జాస్మిత 916 అత్యధిక మార్కులు సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన విద్యార్థులను ప్రిన్సిపల్ బి. రవి శంకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సీవీ. సుదర్శన్ రెడ్డితో కలిసి ఆయన అభినందించారు.

### బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ...

# బహిరంగ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణము లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భవించి 24 ఏళ్ళు పూర్తి చేసుకోని 25వ



వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఏప్రిల్ 27 న ఎల్కతురి %ఇ%' రోడ్డు వద్ద పార్టీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తలపెట్టిన ఛలో వరంగల్ సభను విజయవంతం చేసేందుకు నల్లమోతు భాస్కర్ రావు,మరో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి గారితో కలిసి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 27 న మిర్యాలగూడ నియోజకవర్గం అన్నీ గ్రామము ల నుంచి,టౌన్ లోని అన్ని వార్డుల నుంచి పెద్ద సంఖ్యలో వరంగల్ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో యడవెల్లి శ్రీనివాస రెడ్డి,అన్నబీమోజు నాగార్జున చారి,ఎండి మాఖ్దూమ్ పాషా,ఎండి. ఇలియాస్ ఖాన్, అయిల వెంకన్న,తలకొల శ్రీధర్ రెడ్డి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,రమావత్ బీమ్ల నాయక్,యర్రమళ్ళ దినేష్, గుడిసె దుర్గా ప్రసాద్,లింగంపల్లి చీర0జీవి,గుండెబోయిన చందు యాదవ్,శిరసనగండ్ల ఈశ్వర్ చారి,పందిరి వేణు, కొమ్మన పట్టాభి రామ్,చీరుమామిల్ల వేణుగోపాల్ రావు, మండలోజు సైదా చారి తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి నుంచి తప్పిపోయిన

# వెంకటయ్యనే వృద్ధుడు




**బద్వేలు ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** పట్టణంలోని పూలబావి దర్గా వీధిలో నివాసం ఉండే పామూరు వెంకటయ్య 70 సంవత్సరాలు అనే వృద్ధుడు గత సోమవారం ఇంటి నుంచి తప్పిపోయారు. వృద్ధుని కుమారుడు వెంకటేష్, కోడలు సులోచన తెలిపిన వివరాల మేరకు సోమవారం రోజులాగే ఉదయాన్నే నిద్రలేచి బజార్ కు వెళ్లి టీ తాగి ఏడు గంటలకు ఇంటికి వచ్చేవారని,కానీ మధ్యాహ్నం అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో తమ తండ్రి ఆచూకీ కోసం పోలీసులకు ఫిర్యాదు చేశామని,అన్ని ప్రదేశాలు గాలిస్తున్నామని ఆచూకీ తెలిసినవారు 9502150229, 9989 473908 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

### వైభవంగా శ్రీ కోదండరాముని

# రథోత్సవం

**ఒంటిమిట్ట ఏప్రిల్ 12 సూర్య న్యూస్** ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా





జరిగింది. ఉదయం 10.30 గంటలకు రథోత్సవం ప్రారంభమైంది. శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాముల వారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం, డెప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఇంజినీరింగ్ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో...

# ఆంజనేయ స్వామి విజయోత్సవం వేడుకలు

### వడ్డే పోతిరెడ్డి శిరీష దంపతులతో సత్యనారాయణ స్వామి వ్రతం

**గుంతకల్లు ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం నందు చైత్ర పూర్ణిమ సందర్భంగా దేవస్థాన అర్చకులు స్వామి అమ్మ వార్లకు ప్రసన్నాంజనేయ స్వామి విజయోత్సం పురస్కరిం చుకొని విశేషమైన పూజలు నిర్వహించి ఆలయం రాశుల మంటపంలో సత్యనారాయణ స్వామి వ్రతం గుత్తి వడ్డే పోతు రెడ్డి శిరీష దంపతులు చేయించుకోవడం జరిగినది. అనంతరం చెన్నకేశవ స్వామీ మాట్లాడుతూ ప్రతిరోజు నిత్యం ప్రత్యేక పూజలతో పాటు సత్యనారాయణ స్వామి వ్రతం దేవస్థానంలోనే ప్రతి పౌర్ణమి రోజున విశేషముగా నిర్వహించబడును కావున భక్తులు ప్రజలు మీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొనేదానికి అవకాశం దేవస్థానం కమిటీ కలిగించారు. కావున అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నామనీ అన్నారు. ఆలయంలో పెళ్లిళ్లు తక్కువ ఖర్చుతో 500 మంది వరకు చేసుకునే వసతి కలిపిస్తూ సప్లయర్స్ అయ్యే ఖర్చుతోనే పెళ్లి అవుతుందని అన్నారు. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో కళ్యాణం చేసుకున్న దంపతులకు స్వామి అమ్మవార్ల ఆశీర్వాదం ఉంటుందని అన్నారు. అలాగే పెళ్లిళ్లు కాని వారు సంతానం లేని వారు ఆరోగ్యం ఆర్థిక లావాదేవీల సమస్యలు విద్యా ఉద్యోగం ఉపాధి కొరకు అనారోగ్య సమస్యలు ఉన్న శ్రీ





లక్ష్మీనారాయణ స్వామి శాంతి కళ్యాణం మరియు ధనవంత్రి హోమం విశ్వక్సేన గణపతి హోమం కాశి నర్మదా శివలింగానికి అభిషేకాలు ఆంజనేయ స్వామి అభిషేకాలు ఆకుల పూజలు వ్రతాలు గరుడ హోమం బల్లి ,సర్ప ,నక్షత్ర దోష నివారణకు పూజలు హోమాలు గోమాతకు ఒక ప్రత్యేక పూజలు చేయబడుననీ అన్నారు. అనంతరం పరశురాముడు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నారాయణస్వామి కాశీ విశ్వనాథ సాలాక్షి మాత అన్నపూర్ణేశ్వరి అమ్మ కృపాకటాక్షాలతో అన్న ప్రసాద వితరణ ఈరోజుకు 800 రోజులు అయినదని తెలపడానికి ఆనందిస్తూ దైవ దర్శనం భక్తులకు అన్న ప్రసాదం అందిస్తున్నామని లాభం ఆశించి చేస్తే వ్యాపారం అంటారు. ఏమీ ఆశించకుండా చేసే దాన్ని సాయం అంటారు. జ్ఞానాన్ని ప్రశాంతతను ఆధ్యాత్మికతను దైవ అనుగ్రహాన్ని అన్న ప్రసాదాన్ని భక్తులకు అందిస్తే అదే నిజమైన దైవ పుణ్య సేవగా భావిస్తున్నామని ఆ దేవుని సంకల్పం ఇది మా కుటుంబానికి ఆ దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నామని అన్నారు. నిరంతరం స్వామివారి అమ్మవారి పాద సేవలోనే ఉంటామని ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలనే శాశ్వత పుణ్యకారానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ ఆలయం సమాజం కోసమే వెలసినదని అందుకే ఇది అందరి దేవస్థానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు కౌసల్య ఆదినారాయణ పెద్ద సంఖ్యలో భక్తులు మహిళలు ఆలయ అన్నదాన సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘణంగా సీతారాముల కళ్యాణం



**చౌడేపల్లి ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :** మండలం లో గల అబీష్టద మృత్యుంజయేశ్వర స్వామి దేవస్థానం లో గల హరిమందిరంలో బొగ్గరపు సుబ్రమణ్యం, ఉషారాణి ఆధ్వర్యంలో ఉభయదారులుగా ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి పట్టణం నుండి కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు అశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారి చరిత్రను, కళ్యాణ విశేషాలను భక్తులకు తెలియజేశారు. కళ్యాణం అనంతరం భక్తులకు ఉభయదారులం తీర్థప్రసాదాలు అందించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**హిందూపురం ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** హిందూపురం నియోజక వర్గం సింగిరెడ్డిపల్లి 38వ వార్డు కు చెందిన, చెన్నకృష్ణ కి 1,23,090/- రూపాయలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు బాధితుడికి అందించిన ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత పిఏ శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో 38వ వార్డు సింగిరెడ్డిపల్లికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

### శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంకు

# రూ.1.50 లక్షల విరాళం

### ఆలయం అభివృద్ధికి నగదు విరాళం అందజేస్తున్న దాతలు

**రుద్రవరం ఏప్రిల్ 12 సూర్య న్యూస్** శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయం కు దాతలు రూ 1.50 లక్షల నగదు విరాళం అందజేశారు. శనివారం దేవస్థానం కమిటీ



చైర్మన్ సింగతల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూరుద్రవరం మండలం కొండమాయపల్లి పంచాయతీ వెలగలపల్లె గ్రామ పొలిమేరలో వెలిసినటువంటి శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో వెలసిన పాత వెంకటేశ్వర స్వామి కి వెండి తొడుగు గాను రుద్రవరం గ్రామ వాస్తవ్యులు గంగిశెట్టి తిమ్మయ్య ,రమాదేవి దంపతులు రూ 1లక్ష 50 వేల రూపాయలు విరాళంగాఅందజేశారన్నారు. ఆలయం అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన కోరారు.

### విజయకేతనం ఎగరేసిన రుద్రవరం

# ఆదర్శ పాఠశాల విద్యార్థులు

### సి. హీ. సి లో జిల్లా ఫస్ట్ వచ్చిన సంధ్య రాణి 945/1000 మార్కులు

### జూనియర్ ఏం.పీ.సి లో కావ్య 455/470

**రుద్రవరం ఏప్రిల్ 12 సూర్య న్యూస్ :** ఇంటర్ ఫలితాల్లో రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావుతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని వారం వెలువడిన జూనియర్ ఎంపిసి విభాగంలో కావ్య 456/470 మార్కులు సాధించారన్నారు. సీనియర్ సి.హీ.సి విభాగంలో సంధ్య రరాణీ 1000 మార్కులకుగాను 945, బై.పి.సి లో శరణ్య 931, లక్ష్మి ప్రసన్న 934, జయలీల 924, ఎమ్.పీ.సి లో పావని 922 మార్కులు సాధించారని చెప్పారు. సీనియర్ విభాగంలో 800 కంటే ఎక్కువ మార్కులు చాలా మంది పొందారని తెలిపారు. జూనియర్ బైపిసి విభాగంలో 440 మార్కులకుగాను సంధ్య 409,సునీత 402 మార్కులు, జూనియర్ సి. హి. సీ లో భార్గవి 393/500 మార్కులు సాధించారన్నారు. ఇంతటి ఘన విజయాలు సాధించటానికి అత్యుత్తమ విద్యాప్రణాళికలతో పాటు, ఉపాధ్యాయ బృందం,అధ్యాపకులు,స్కూల్ సిబ్బంది కృషి ఎంతో ఉందని తెలిపారు. ఆయా విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.




### శిల్పారామంలో నేడు వారాంతపు

# సాంస్కృతిక కార్యక్రమాలు

**పులివెందుల ఏప్రిల్12సూర్య న్యూస్:** సంస్కృతి సంప్రదాయాల సమాహారం పులివెందుల పట్టణ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం



సాయంత్రం 5-30 నిమిషాలకు జీవనజ్యోతి హై స్కూల్, పులివెందుల చిన్నారులచే శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించబడునని శిల్పారామం పరిపాలన అధికారి టి. విశ్వనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో పట్టణ ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

### అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్ &

# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన చిన్నారి నిషితశివన్

**రాజమహేంద్రవరం( సిటీ) ఏప్రిల్ 12సూర్య న్యూస్:** అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్ మరియు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన చిన్నారి దొంతలా నిషిత శివన్ ను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నగర పాలక సంస్థ కమిషనర్ కేతన్ గర్గ్ అభినందించారు. నిషిత శివన్ ఆయా రికార్డులు సాధించిన నేపథ్యంలో ఆ చిన్నారి తల్లితండ్రులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, కమిషనర్ కేతన్ గర్గ్ ను మున్సిపల్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆ చిన్నారిని అభినందించారు. మూడు సంవత్సరాల 9 నెలల వయస్సులో అంతర్జాతీయ రికార్డులు సాధించడం మామూలు విషయం కాదన్నారు. భవిష్యత్తులో చిన్నారి నిషిత శివన్ మరిన్ని రికార్డుల సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. చిన్నారి నిషిత శివన్ ను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు దొంతల శివ, రమ్యలను వారు అభినందించారు. కాగా 27 రాష్ట్రాలు వాటి రాజధానులు, 16 జాతీయ చిహ్నాలు మరియు 7 ఖండాలు, 8 గ్రహాలు, శరీర భాగాలు, ఇంద్ర ధనస్సు రంగులు, రవాణా పరికరాలు, సహాయకులు, ఆంగ్ల అక్షరాలు, సంఖ్యలు, అడవి జంతువులు, వ్యవసాయ జంతువులు, బ్యాడ్ టచ్, సిగ్నల్స్ ల్కెట్లు, రుతువులు, పండ్లు, నెలలు, వారాలు పేర్లను అతి సునాయాసంగా చెప్పడంతో చిన్నారి నిషిత శివన్ అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్ మరియు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ లను సొంతం చేసుకుంది.





సూర్య
ఆదివారం 13 ఏప్రిల్, 2025

## విజ్ఞాన్ విజయభేరి ఇంటర్‌లో
# రాష్ట్రస్థాయి ర్యాంకుల పంట

**రాయవరం ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫలితాలలో రాయవరం విజ్ఞాన్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి, మరోసారి విజ్ఞాన్ కి సాటి లేదు అని నిరూపించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో కొవ్వూరి సాగర్ రెడ్డి 988 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానం, నల్లమిల్లి మాధవి దేవి 982 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో కడియాల ధనలక్ష్మి 966, సత్యాల మ్యాగీ 966, దేవిశెట్టి హేమ వర్షిని 960 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో కర్రి త్రివేణి 947, ద్వారంపూడి శశి చందన 905 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో మేడపాటి లక్ష్మి గణ పూజిత 463 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానం , ఇప్పిలి వెంకటేష్ 462, కడకుదురు నాగ శరణ్య 462, సముద్రపు వీరలక్ష్మి 461 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో జోష్ణ సూర్య దేవి 424, కడియాల దివ్యశ్రీ 416, బత్తిన పరిమళ 401 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో కోనాల లక్ష్మీ సంజన 462, పంపన జ్ఞానశ్రీ 462, కొవ్వూరి వైష్ణవి 452 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 31 మంది విద్యార్థులు 900 మార్కులు పైబడి సాధించారు మరియు మొదటి సంవత్సరం విభాగంలో 52మంది విద్యార్థులు 400 మార్కులు పైబడి సాధించారు. కళాశాల విద్యార్థుల్లో సుమారు 90 శాతం మంది విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించారు. ఇటువంటి అద్భుత విజయాలు సాధించినటువంటి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరియు అధ్యాపక బృందాన్ని కళాశాల చైర్మన్ డాక్టర్ మల్లిడి అమ్మి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయాలు సాధించిన విద్యార్థులను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మరియు మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో ఇటువంటి అద్భుతమైన విజయాలు సాధించినటువంటి విజ్ఞాన్ కళాశాల యాజమాన్యాన్ని శాసనసభ్యులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మల్లిడి శేషవేణి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సబ్బెళ్ల అచ్చిరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్లిడి సతీష్ రెడ్డి, టిఎస్సార్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ అధినేత తేతల సుబ్బి రెడ్డి, రాయవరం ప్రముఖ తెలుగుదేశం నాయకులు ఉండవల్లి రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.






## ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో
# 78 శాతం ఉత్తీర్ణత

**మడకశిర ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితాలను శనివారం ఇంటర్ బోర్డ్ విడుదల చేసింది. అందులో మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడి యట్ ద్వితీయ సంవత్సరంలో 78 శాతం, ప్రథమ సంవత్సరంలో 33 శాతం జనరల్ కళాశాలలో ఉత్తీర్ణత సాధించారు. జనరల్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 178 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 59 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని 119 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో ఫెయిల్ అయినారు. ద్వితీయ సంవత్సరంలో 153 మంది విద్యార్థులకు గాను 120 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 33 మంది విద్యార్థులు ఫైల్ అయ్యారు. ఈ కళాశాలలో చదువుతున్న ఎం ప్రేమ బైపిసి లో వెయ్యి మార్కులకు 950 మార్కులు, ఎంపీసీలో చంద్రమౌళి 845 మార్కులు పుష్ప సిఇసి 912 మార్కులు జాహ్నవి హెచ్ఈసి 908 మార్కులు సాధించి కళాశాల తాపర్లుగా నిలిచారు. వృత్తి విద్యా కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 62 శాతం, ప్రథమ సంవత్సరంలో 43% ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 281 మంది విద్యార్థులకు గాను 120 మంది విద్యార్థులు161 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 254 మంది విద్యార్థులకు గాను 155మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా 99 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఆయా కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఇక్కడ లావణ్య అనే అమ్మాయి కంప్యూటర్ సైన్స్ లో 1000మార్కులకు గాను 925 మార్కులు, ఏ శైల 948 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ పరీక్షలో అభ్యర్థులు ఈనెల 22 లోపు పరీక్ష ఫీజును కళాశాలలో చెల్లించవలసి ఉంటుందని ఆయా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుజాత, మహేష్ లు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ కార్యదర్శుల
# నూతన కార్యవర్గం ఎంపిక

**పుట్టపర్తి రూరల్ ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** పుట్టపర్తి ఎంపీడీవో కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన జిల్లా కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఈ కమిటీకి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామ్మోహన్ ఉపాధ్యక్షుడు శంకర్ పబ్లిసిటీ సెక్రటరీ ఓం ప్రకాష్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో శ్రీ సత్యసాయి జిల్లా గ్రామ పంచాయితీ కార్యదర్శుల నూతన అధ్యక్షుడిగా దాదిరెడ్డి విశ్వనాథ రెడ్డి ని ప్రధాన కార్యదర్శిగా ఈశ్వరు, గౌరవాధ్యక్షులుగా జైపాల్ రెడ్డి ని, ట్రెజరర్ గా శ్రావన్,అడిషనల్ జనరల్ సెక్రటరీస్ గా శ్రీకాంతు ,జనార్దన్ రెడ్డిని అసోసియేట్ ప్రెసిడెంట్ గా ధనలక్ష్మి ,దివాకర్, ఇల్లు రాము, కెంచరాయప్ప ని ,ఉపాధ్యక్షులుగా అనిత, రాజశేఖర్, చంద్రకాంత్, గంగాధర్ ని ,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా విజయ నాయక్ ,ధనుంజయ్, విశ్వనాథ్, చంద్రమోహన్ ను డివిజన్ ఇంచార్జ్ సెక్రటరీలుగా మహమ్మద్ అలీ, చక్రవర్తి, సుధాకర్ రెడ్డి, వరదరాజుల్ని మహిళా వింగ్ సెక్రటరీలుగా త్రివేణి ,రిజ్వాన, మమతా ని పబ్లిసిటీ సెక్రటరీగా సత్య, యోగేశ్వర్, ఈజీ రమణప్ప ,సురేష్ ని ,ఈసీ మెంబర్లుగా నరసయ్య గౌడ్, ఏ ప్రసాద్, భాష, సాయి జయశంకర్ ,జిల్లా నాయక్ ,ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



# ఇంటర్ ఫలితాలలో శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**పులివెందుల ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** పట్టణంలోని స్థానిక శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో విజయకేతనం ఎగురవేసినట్లు శ్రీ సాయి చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సహ వ్యవస్థాపకురాలు నీరాజారెడ్డి పేర్కొన్నారు. ప్రథమ సంవత్సరం ఇంటర్ ఎంపీసీ నందు 462/470 మార్కులతో బి అభిషేక్ రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచాడు, బైపీసీ నందు ఎం సాహితీ 429/440, సిఇసి నందు 448/500 మార్కులతో ఏ దక్ష అక్షయ రెడ్డి అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నుండి 963/1000 మార్కులతో వి హర్షిత, బైపిసి నుండి 981/1000 మార్కులతో ఎస్ హరీష్ కుమార్ రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచారు, సిఇసి నందు ఎస్. ఫయాజ్ 864/1000 మార్కులు సాధించారు. మరియు ఇంటర్ ఫస్టియర్ నుండి 400 మార్కులు పైగా 30 మంది విద్యార్థులు, ఇంటర్ సెకండియర్ నుంచి 900 మార్కులు పైగా 18 మంది విద్యార్థులు కాలేజ్ మొత్తం 90.5% ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ విద్యార్థులకు అసాధారణమైన కోచింగ్ ని నిరంతరం అందిస్తూ అద్భుతమైన కోచింగ్ అందించడం చక్కగా నిర్మాణాత్మకమైన మైక్రో షెడ్యూల్, రెగ్యులర్, ఇంటర్నల్ పరీక్షలు సమగ్ర ర్యాంకింగ్ వ్యవస్థ మరియు అంకితభావంతో కూడిన అధ్యాపకుల బృందాన్ని అందించడంలో మేము చాలా గర్వపడుతున్నామని అన్నారు. ఈ విజయానికి స్థాపకుడు చైర్మన్ ఏ. నారాయణరెడ్డి, డైరెక్టర్ పి వెంకట సుబ్బారెడ్డి , కళాశాల ప్రిన్సిపల్ ఎద్దుల గంగిరెడ్డి మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులకు తల్లిదండ్రులకు ప్రశంసలను తెలియజేశారు. ఇంకా మంచి విద్యను అందించే క్రమంలో ఈ సంవత్సరం నుండి ఆకాష్ సిప్ వారి ఆధ్వర్యంలో ఎంపీసీ బైపీసీ వారికి జేఈఈ మెయిన్స్, నీట్ కోచింగ్ కు ఆకాష్ సిప్ వారి తో ఒప్పందం కుదుర్చుకొని ఆన్లైన్ క్లాసులు చెప్పించడం జరుగుతోంది. బాయ్స్ కాంపస్ మరియు గర్ల్స్ కాంపస్ వేరువేరుగా, మరియు బాయ్స్ హాస్టల్ మరియు గర్ల్స్ హాస్టల్ వేరువేరుగా కలదు. మంచి విద్యను అందించాలని అందించేదానికి కృషి చేస్తామని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామని తెలిపారు.



## ఈనెల 16న బత్తుల బలరామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# ఉచితం మెగా వైద్య శిబిరం

**తూర్పుగోదావరి/ సీతానగరం ఏప్రిల్ 12సూర్య న్యూస్:-** ఈనెల 16వ తేదీన బత్తుల బలరామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితం మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ప్రోగ్రాం ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ రిటైర్డ్ డి.ఎస్.పి జనసైనికులు కదలి వెంకటేశ్వరరావు జీవీకే ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొబైల్ మెడికల్ వ్యాన్ ద్వారా ప్రత్యేక క్యాన్సర్ వైద్య నిపుణులతో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయబడును అని జిఎస్ఎల్ హాస్పిటల్స్ సౌజన్యంతో 50 మంది ప్రముఖ వైద్యుల చే ఈ వైద్య శిబిరం నిర్వహించబడుతుందని ఈ వైద్య శిబిరంలో కీళ్లు ఎముకలకు వైద్యం, స్త్రీల వైద్యం, మూత్ర కోస వ్యాధులకు చెవి ముక్కు గొంతు చిన్నపిల్లలు వైద్యం నరములు చాతి ఊపిరితిత్తుల ఎక్సరే పరీక్ష, దంత వైద్యం స్త్రీలకు గర్భాశయ పరీక్ష అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు స్త్రీలకు రొమ్ము క్యాన్సర్ పరీక్ష స్త్రీలకు ఉదర పరీక్ష మరియు జనరల్ వైద్యం గుండె,చర్మ, కిడ్నీ, కంటి వ్యాధులకు ఉచితముగా ఈ వైద్య శిబిరంలో పరీక్షలు అన్నీ ఉచితంగా నిర్వహించి రిపోర్ట్ మరియు మందులు ఇవ్వబడును 40 సంవత్సరములు పైబడిన స్త్రీలు బిడియపడకుండా తప్పనిసరిగా ఈ పరీక్షలు చేయించుకోవాలని వ్యాధి తొలి దేశంలో నిర్ధారణ చాలా సులువుగా ఉంటుందని అందుచేత అందరూ ఈ వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



## టిడిపి పార్టీ కార్యాలయం నమూనా చిత్రాలను
# ఆవిష్కరించిన సి ఎం చంద్రబాబు

**కడప బ్యూరో ఏప్రిల్ 12 సూర్య న్యూస్** కడప నగరంలో నిర్మిస్తున్న కడప జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నమూనా చిత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. పార్టీ భవిష్యత్ తరాలకు సేవలందించే విధంగా భవన నిర్మాణ శైలిని రూపొందించినందుకు అభినందించారు. అలాగే కడప నగరంలో మే 27, 28, 29వ తేదీల్లో జరగనున్న తెలుగుదేశం మహానాడు కార్యక్రమానికి సంబంధించిన పనులపై కార్యాచరణ పై జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులతో చర్చించారు ఈసారి జరిగే మహానాడు అత్యద్భుతంగా జరగాలని దానికి కావాల్సిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత , పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసుల రెడ్డి,కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవిరెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య , ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి,ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, జమ్మలమడుగు ఇంచార్జ్ భూపేష్ రెడ్డి ,టిడిపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్న మాజీ...
# తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

**దేవనకొండ ఏప్రిల్ 12సూర్య న్యూస్ :** మండల పరిధిలోని బంటుపల్లి గ్రామం లో హనుమాన్ జయంతి వేడుకలు సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారి రథోత్సవం సందర్భంగా బంటుపల్లి వెంకటస్వామి గౌడ్ ఆహ్వానం మేరకు ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ నియోజకవర్గ ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకలు మొదలగునవి నిర్వహించారు. అనంతరం జాతీయస్థాయి కబడ్డీ పోటీలు లో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండిగింజల రంగన్న, ఈదులదేవర బండ సుభాన్, కప్పట్రాళ్ల మల్లికార్జున,సర్పంచ్ భర్త మాల బండ్లయ్య,ఉపసర్పంచ్ సుభాన్, నాగేష్ రావు, కిష్టప్ప,తెలుగు యువత అధ్యక్షులు రాజాసాహెబ్, శ్రీరాములు, లక్ష్మన్న,టీవీ రామాంజిని, వీరేష్, మహేశ్వర రెడ్డి, మురళి, ఐటీడీపి అధ్యక్షులు రామాంజినేయులు, చాంద్ బాషా, సుధాకర్ తెలుగుదేశం పార్టీ లు మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు మాజీ ఎంపీటీసీ లు క్లస్టర్, యూనిటీ బూత్ ఇంచార్జిలు, అనుబంద సంఘాల ఐటీడీపి టిఎన్ఎస్ఎఫ్, టి ఎన్ టి యు సి,తెలుగు యువత నాయకులు కార్యకర్తలుమరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గ్యాస్ గోడౌన్ సమీపంలో...
# అగ్ని ప్రమాదం...

తృటిలో తప్పిన పెనుప్రమాదం

**కడప/అట్లూరు ఏప్రిల్ 12 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పాత అట్లూరు గ్రామంలోని ఇండియన్ గ్యాస్ సమీపంలో ఓ పొలములో ఓ రైతు చెత్తకు నిప్పు పెట్టడంతో ప్రమాదశాత్తు కంచకు నిప్పు అంటుకొని గ్యాస్ గోడౌన్ వైపు మంట చెలరేగాయి. దీంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. గ్రామస్తులు అప్రమత్తమై నీళ్లు చల్లి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ సమాచారాన్ని బద్వేలు అగ్నిమాపక సిబ్బందికి గ్రామస్తులు సమాచారం అందించడంతో వెంటనే అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలను,నిప్పు రవ్వ లను ఆర్పి వేయడం జరిగింది. పూర్తిగా మంటలు అదుపులోకి రావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.





# వైభవంగా సాగిన హనుమాన్ శోభాయాత్ర

శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు







**హొళగుంద ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో అధికారులు పోలీసులు గ్రామస్తులు నడుమ ఎంతో భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర వేడుకలు ఆశేష భక్త జన సందోహం మధ్య ఎంతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ శోభాయాత్ర స్థానిక సుంకుల పరమేశ్వరి ఆలయ ప్రాంగణం వద్ద గల చిక్కబావి వద్ద ఉన్న బాలాంజనేయ స్వామి ఆలయం వద్ద ఆలయ పూజారులు,అర్చకులు, మరియు గ్రామ యువకులు ఎంతో విశిష్టతతో ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ఎంతోమంది భక్తులు కోలాహలాలతో జై రామ... జయ జయ రామ... జయ హనుమాన్... అంటూ నినాదాలు చేస్తూ ఆంజనేయస్వామి జండాలతో కోటా వీధి నుండి స్థానిక మల్లమ్మ సత్రం, పెద్ద మసీదు మీదుగా , ఈర్ల కట్ట, స్థానిక కన్నడ ప్రాథమిక పాఠశాల, బస్టాండ్ వద్ద మానవహారాన్ని ఏర్పాటు చేసి వాల్మీకి సర్కిల్ మీదుగా తిరిగి బాలాంజనేయ స్వామి ఆలయం వరకు శోభాయాత్రను చేపట్టారు. ఈ శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గ్రామస్తులు గ్రామ పెద్దలు నడుమ ముందుగానే ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో చెప్పిన విధంగా పలుషరతులతో అందరూ వాటికి కట్టుబడి శోభాయాత్రను ప్రశాంతంగా పూర్తి చేశారు. అలాగే అక్కడక్కడ భక్తులకు చలివేంద్రాలను ఏర్పాటు చేసి శోభాయాత్రలో అలసిన భక్తులకు మంచినీటి ప్యాకెట్లను చల్లని నీటిని అక్కడక్కడ పంపిణీ చేస్తూ భక్తులకు పేద తీరేందుకై వివిధ రకాల పానియాలను ఆయా నిర్వాహకులు అందజేయడం జరిగింది. గ్రామస్తులు గ్రామ పెద్దలు శోభాయాత్ర ముగిసేంతవరకు శోభాయాత్ర వెంబడి ఉండి యువకులకు పలు రకాల జాగ్రత్తలను చెబుతూ శోభాయాత్ర శాంతియుతంగా ముగించేందుకు తమవంతుగా తోడ్పాటు అందించారు. అలాగే డిఎస్పి వెంకట్రామయ్య సిఐ రవిశంకర్ రెడ్డి స్థానిక ఎస్సై దిలీప్ కుమార్లు, అలాగే సుమారు పదుల సంఖ్యలో ఏఎస్ఐలు, ఏడు మంది ఎస్ఐలు, ముగ్గురు సీఐలతో పాటు 50 మంది పోలీసులు హొంగార్డులు ఈ శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక భద్రత ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రాజా పంపన్న గౌడ్, డాక్టర్ తిప్పయ్య, యువకులు తిక్క స్వామి ,పవన్ కుమార్, మల్లికార్జున, సిద్దు, తదితర శోభాయాత్ర నిర్వాహకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.